# నిజం చెపుతాం

Nijam Cheputham — తెలుగు దినపత్రిక

సూర్యాపేట | శుక్రవారం | 04-04-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక: 38 | పేజీలు: 4 | వెల: రూ.1/-


### వివాహ వేడుకకు హాజరైన జగన్

వైసీపీ అధినేత జగన్ వైసీపీ నేత కోట్ల హర్షవర్ధన్ రెడ్డి కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. నూతన వధూవరులు శ్రేయ, వివేకానందలను ఆశీర్వదించారు. కర్నూలులోని జీఆర్సీ కన్వెన్షన్ లో ఈ వివాహం జరిగింది. జగన్ రాక సందర్భంగా వైసీపీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో అక్కడకు చేరుకున్నారు. జై జగన్ నినాదాలో ఆ ప్రాంతం మారుమోగింది.



## హైదరాబాద్‌కు హ్యాట్రిక్ ఓటమి

- కోల్ కతాలోని ఈడెన్ గార్డెన్స్ లో మ్యాచ్
- 80 పరుగుల తేడాతో ఓడిన సన్ రైజర్స్
- 201 పరుగుల లక్ష్యఛేదనలో 120కే ఆలౌట్

గత ఐపీఎల్ సీజన్ లో పరుగుల సునామీ సృష్టించిన సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు ఈ సీజన్ లో తడబడుతోంది. తొలి మ్యాచ్ లో రికార్డు స్కోరు చేసి గత సీజన్ ఆటతీరును కంటిన్యూ చేస్తున్నట్టే కనిపించినా, ఆ తర్వాత వరుసగా రెండు ఓటములతో నిరాశపరిచింది. ఇవాళ కోల్ కతా నైట్ రైడర్స్ చేతిలోనూ ఓటమిపాలై వరుసగా మూడో పరాజయాన్ని ఖాతాలో వేసుకుంది. కోల్ కతాలోని ఈడెన్ గార్డెన్స్ లో జరిగిన ఈ మ్యాచ్ లో ఎస్ఆర్ హెచ్ జట్టు 80 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన కేకేఆర్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 200 పరుగులు చేయగా... 201 పరుగుల లక్ష్యఛేదనలో సన్ రైజర్స్ టీమ్ 16.4 ఓవర్ల 120 పరుగులకే ఆలౌట్ అయింది. క్లాసెన్ 33, కమిందు మెండిస్ 27, నితీశ్ కుమార్ రెడ్డి 19, కెప్టెన్ ప్యాట్ కమిన్స్ 14 పరుగులు చేశారు.

## థాయ్ ప్రధాని షినవత్రా నుంచి ప్రధాని మోదీకి కానుక

- ఈ చర్య భారత్, థాయ్‌లాండ్ మధ్య బలమైన సాంస్కృతిక, భాషాపరమైన, మతపరమైన సంబంధాలకు నిదర్శనంగా నిలుస్తోంది

- థాయ్‌లాండ్ లో పర్యటిస్తున్న ప్రధాని మోదీ
- థాయ్ ప్రధాని షినవత్రాతో ద్వైపాక్షిక సమావేశం
- ఈ సందర్భంగా మోదీకి తిపిటక గ్రంథం బహూకరణ

‘తిపిటక’ అంటే పాలీ భాషలో ‘మూడు బుట్టలు’. ఇది బౌద్ధ ధర్మ గ్రంథాలలో ప్రధానమైన



భారత ప్రధాని నరేంద్ర మోదీకి థాయ్‌లాండ్ ప్రధాని పెటోంగ్‌టార్న్ షినవత్రా విశిష్ట కానుకను అందజేశారు. బ్యాంకాక్‌లో జరిగిన ద్వైపాక్షిక చర్చల సందర్భంగా ‘ది వరల్డ్ తిపిటక: సజ్జాయ ఫొనెటిక్ ఎడిషన్’ పేరు గల బౌద్ధ గ్రంథాన్ని మోదీకి బహూకరించారు. ఈ చర్య భారత్, థాయ్‌లాండ్ మధ్య బలమైన సాంస్కృతిక, భాషాపరమైన, మతపరమైన సంబంధాలకు నిదర్శనంగా నిలుస్తోంది.'తిపిటక' అంటే పాలీ భాషలో 'మూడు బుట్టలు'. ఇది బౌద్ధ ధర్మ గ్రంథాలలో ప్రధానమైనది. ఇందులో బౌద్ధ సన్యాసుల నియమాలు, సూత్రాలు, బోధనలు సంగ్రహించబడి ఉంటాయి. ఈ గ్రంథం మొత్తం 108 సంపుటాలుగా ఉందిథాయ్ ప్రభుత్వం రాజు భూమిబల్ అతుల్యతేజ్ (రామ-9), రాణి సిరికిట్ 70వ వార్షికోత్సవం సందర్భంగా 2016లో ‘వరల్డ్ తిపిటక ప్రాజెక్ట్’లో భాగంగా ఈ ప్రత్యేక ఎడిషన్‌ను ప్రచురించింది. పాలి, థాయ్ లిపులలో రూపొందించబడిన ఈ గ్రంథం, తొమ్మిది మిలియన్లకు పైగా పదాలను కలిగి ఉంది. అంతేకాకుండా, ఇది కచ్చితమైన ఉచ్చారణతో పఠించేందుకు వీలుగా రూపొందించబడింది.కానుక అందుకున్న సందర్భంగా ప్రధాని మోదీ స్పందిస్తూ, “ప్రధాని షినవత్రా నాకు తిపిటకను బహుమతిగా ఇచ్చారు. లార్డ్ బుద్ధుని పుణ్యభూమి అయిన భారతదేశం తరపున నేను దానిని వినయంగా స్వీకరించాను. గత సంవత్సరం, భారతదేశం లార్డ్ బుద్ధుని పవిత్ర అవశేషాలను, ఇద్దరు ప్రధాన మతగురువులను థాయ్‌లాండ్‌కు పంపింది. దాదాపు నాలుగు మిలియన్ల మంది ప్రజలు ఆ అవశేషాలకు నివాళులర్పించారని తెలుసుకోవడం చాలా సంతోషంగా ఉంది” అని అన్నారు.థాయ్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, థాయ్‌లాండ్ రాజులు బౌద్ధమత సంరక్షకులుగా ఉండటంతో పాటు, తిపిటకను ఇతర దేశాలకు వ్యాప్తి చేయడంలో చురుకైన పాత్ర పోషిస్తున్నారు.

## ఒక్కరోజులో వందల ఎకరాల్లో చెట్లు కొట్టేయడం సాధారణ విషయం కాదు...

- 400 ఎకరాల భూముల వ్యవహారంపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు
- తదుపరి ఉత్తర్వులు ఇచ్చే వరకు చర్యలు నిలిపివేయాలని ఆదేశం
- అత్యవసరంగా ఆ భూమిలో కార్యకలాపాలు చేపట్టాల్సిన అవసరమేమొచ్చిందని ప్రశ్న
- చట్టాన్ని చేతుల్లోకి ఎలా తీసుకుంటారని ప్రభుత్వాన్ని ప్రశ్నించింది..

- తెలంగాణ ప్రభుత్వంపై సుప్రీంకోర్టు ఆగ్రహం





కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూముల వ్యవహారంలో తెలంగాణ ప్రభుత్వంపై భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది.

తదుపరి ఉత్తర్వులు ఇచ్చేంత వరకు చర్యలు నిలిపివేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు తెలంగాణ హైకోర్టు రిజిస్ట్రార్ ఈరోజు మధ్యాహ్నం మధ్యంతర నివేదికను పంపించారు. హైకోర్టు నివేదికను జస్టిస్ గవాయ్ ధర్మాసనం పరిశీలించింది. చట్టాన్ని చేతుల్లోకి ఎలా తీసుకుంటారని ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. ఇది చాలా తీవ్రమైన అంశమని పేర్కొంది.కంచ గచ్చిబౌలి వ్యవహారానికి సంబంధించి వార్తా కథనాలను అమికస్ క్యూరీ జస్టిస్ గవాయ్ ధర్మాసనం ముందు ప్రస్తావించారు. ఈ కేసులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని సుప్రీంకోర్టు ప్రతివాదిగా చేర్చింది.ఆ భూమిలో అత్యవసరంగా కార్యకలాపాలు చేపట్టాల్సిన అవసరం ఏమి వచ్చిందని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. ఒకవేళ అది అటవీ ప్రాంతం కాకపోయినప్పటికీ, చెట్లు కొట్టే ముందు అనుమతులు తీసుకున్నారా అని అడిగింది. ఒక్కరోజులో వందల ఎకరాల్లో చెట్లు కొట్టేయడం సాధారణ అంశం కాదని వ్యాఖ్యానించింది. తమ ప్రశ్నలకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమాధానం చెప్పాలని స్పష్టం చేసింది. తదుపరి విచారణను ఈ నెల 16వ తేదీకి వాయిదా వేసింది.

## ట్రంప్ విధించిన సుంకాలపై కేంద్ర ప్రభుత్వం స్పందించాలి

- అమెరికా విధించిన సుంకాలు మన ఆర్థిక వ్యవస్థను పూర్తిగా నాశనం చేస్తాయన్న రాహుల్ గాంధీ
- కేంద్రం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో చెప్పాలని డిమాండ్
- రాహుల్ గాంధీ వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చిన అనురాగ్ ఠాకూర్



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్ ఉత్పత్తులపై విధిస్తున్న సుంకాల విషయంలో కేంద్ర ప్రభుత్వం స్పందించాలని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. లోక్‌సభలో ఆయన మాట్లాడుతూ, అమెరికా సుంకాలు మన ఆర్థిక వ్యవస్థను తీవ్రంగా దెబ్బతీస్తాయని అన్నారు. దీనిపై కేంద్ర ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోబోతుందో స్పష్టం చేయాలన ఆయన కోరారు.ఈ సందర్భంగా రాహుల్ గాంధీ భారత్-చైనా సరిహద్దు వివాదాన్ని ప్రస్తావిస్తూ కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు చేశారు. చైనా మన దేశానికి చెందిన 4 వేల కిలోమీటర్లకు పైగా భూభాగాన్ని ఆక్రమించిందని, దీనిపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బీజింగ్ ప్రభుత్వానికి లేఖ రాసినట్లు తెలిసిందని ఆయన అన్నారు. ఆక్రమిత భూభాగాన్ని త్వరగా వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయం అక్కడి రాయబారి ద్వారా వెలుగులోకి వచ్చిందని తెలిపారు.రాహుల్ గాంధీ వ్యాఖ్యలకు బీజేపీ ఎంపీ అనురాగ్ ఠాకూర్ ప్రతిస్పందించారు. ఏ ప్రభుత్వ హయాంలో చైనా ఈ ప్రాంతాన్ని ఆధీనంలోకి తీసుకుందో అందరికీ తెలుసని అన్నారు. డోక్లాం ఘటన జరుగుతున్న సమయంలో బీజింగ్ అధికారులతో కలిసి ఎవరు సూప్ తాగారో కూడా తెలుసని ఠాకూర్ విమర్శించారు. ఇలాంటి అంశాలను రాజకీయం చేయడం వల్ల ఎటువంటి ప్రయోజనం ఉండదని, గతంలో జరిగిన తప్పిదాలకు కాంగ్రెస్ సమాధానం చెప్పాలని నిలదీశారు.

## వక్ఫ్ బిల్లును వ్యతిరేకిస్తూ నిరసనలకు పిలుపునిచ్చిన హీరో విజయ్

- లోక్ సభలో వక్ఫ్ సవరణ బిల్లుకు ఆమోదం
- కేంద్రంపై విపక్షాల విమర్శలు
- వక్ఫ్ సవరణ బిల్లుపై తన వైఖరి వెల్లడించిన టీవీకే పార్టీ
- బిల్లును వెనక్కి తీసుకోవాలంటూ డిమాండ్



తమిళ సూపర్ స్టార్ విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీ వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును వ్యతిరేకిస్తున్నట్టు ప్రకటించింది. ఈ మేరకు వక్ఫ్ సవరణ బిల్లును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ రేపు తమిళనాడు వ్యాప్తంగా నిరసనలకు పిలుపునిచ్చింది. సుదీర్ఘ చర్చల అనంతరం నిన్న లోక్‌సభలో ఆమోదం పొందిన ఈ వివాదాస్పద బిల్లుపై విపక్షాల నుంచి తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ఈ క్రమంలో టీవీకే పార్టీ కూడా తన వైఖరి వెల్లడించింది. అన్ని జిల్లా కేంద్రాల్లో నిరసనలు చేపట్టేందుకు టీవీకే ప్రణాళికలు సిద్ధం చేసింది.

## పిడుగుపాటుకు ఇద్దరు మహిళలు మృతి

- తెలంగాణలో పలు జిల్లాల్లో వర్షాలు
- ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు
- నాగర్ కర్నూల్ జిల్లాలో ఇద్దరు మహిళా కూలీలు మృతి

తెలంగాణలో ఉన్నట్టుండి వాతావరణం మారిపోయింది. హైదరాబాద్ తో పాటు పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాల కారణంగా నాగర్ కర్నూల్ జిల్లాలో తీవ్ర విషాదకర ఘటన చోటుచేసుకుంది. పదర మండలంలో పిడుగుపాటుకు గురై ఇద్దరు మృతి చెందారు. వేరుశనగ పొలాల్లో కూలీ పనులకు వెళ్లిన సమయంలో పిడుగుపాటుకు గురై ఈదమ్మ (55), సైదమ్మ (35) ప్రాణాలు కోల్పోయారు. వీరి మరణంతో స్థానికంగా విషాదం నెలకొంది.

## వక్ఫ్ బోర్డు తీరుపై తెలంగాణ హైకోర్టు సీరియస్...

- ఇబాదత్‌ఖానా స్వాధీనంపై నిర్వహణ కమిటీని వేయాలని గతంలో హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు
- ఉత్తర్వులను అమలు చేయకపోవడంపై హైకోర్టు అసహనం
- దివ్య ఖురాన్ స్ఫూర్తిని వక్ఫ్ బోర్డు విస్మరించిందన్న న్యాయమూర్తి



వక్ఫ్ బోర్డు వ్యవహార శైలిపై తెలంగాణ హైకోర్టు తీవ్రంగా స్పందించింది. దివ్య ఖురాన్ స్ఫూర్తిని వక్ఫ్ బోర్డు విస్మరించిందని జస్టిస్ నగేశ్ భీమపాక వ్యాఖ్యానించారు. వక్ఫ్ బోర్డుపై గత సంవత్సరం హైకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. వాటి విచారణ సందర్భంగా గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను అమలు చేయకపోవడంపై న్యాయమూర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇబాదత్‌ఖానాను స్వాధీనం చేసుకోవాలని గత సంవత్సరం హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. దాని నిర్వహణ కోసం ఒక కమిటీని ఏర్పాటు చేయాలని ఉన్నత న్యాయస్థానం అప్పుడు ఆదేశించింది.

# కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలు అమలుపరచడంలో పూర్తిగా విఫలం

## - బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు చినుకని మల్లేష్ యాదవ్

చౌటుప్పల్,ఏప్రిల్ 3 (నిజం చెపుతాం): కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు నీటిమూటలని బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు చినుకని మల్లేష్ యాదవ్ అన్నారు.గురువారం మండల పరిధిలోని మందోల్లగూడెం (సప్పిడోల్లగూడెం,తూర్పుగూడెం) గ్రామాలలో కాంగ్రెస్ ఎన్నికల హామీలు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను నెరవేర్చకపోవడం పట్ల నిరసిస్తూ ఆ గ్రామ బిజెపి బూత్ అధ్యక్షులు సప్పిడి ప్రశాంత్ రెడ్డి,నెట్టు అంజయ్య అధ్యక్షతన గ్రామ ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కౌన్సిల్ సభ్యులు చినుకని మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ఎన్నికల ముందు ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను హామీలను అమలు పరచడంలో విఫలమైందని వాపోయారు.ప్రతి గ్రామాన బిజెపి ఆధ్వర్యంలో లబ్ధిదారులైన ప్రజలకు అందజేసే విధంగా మహిళలకు 2,500/-, వృద్ధులకు పెన్షన్ 2000 నుండి 4000 పెంపు అర్హులైన లబ్ధిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం మభ్యపెట్టి ప్రజల నుండి ఓట్లను రాబట్టుకున్నారని ఆరోపించారు.తక్షణమే ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బోయ ఇందిరా సంజీవ,కాయితి ముత్యాలు,దిండు భాస్కర్,ఎం.వెంకట్ రెడ్డి,వై.సత్తయ్య, ఎస్.మోహన్ రెడ్డి, పి.అంజిరెడ్డి,కే. లింగస్వామి,పి.వెంకట్ రెడ్డి,పి.అనిల్ రెడ్డి,వై. రాజేష్,ప్రవీణ్,వికాస్ తదితర బిజెపి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



వలిగొండ ఏప్రిల్ 3 (నిజం చెపుతాం) మండల పరిధిలోని ఆరూరు గ్రామానికి చెందిన మన్యం లింగయ్య గుండెపోటుతో మృతి చెందగా మృతుని కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ మాజీ ఉప సర్పంచ్ సుక్క ముత్యాలు కే కరుణాకర్, మత్స్యగిరి గుట్ట డైరెక్టర్, డి అంజయ్య చారి, ఎం ముత్యాలు, పాల సంఘం డైరెక్టర్ బి శ్రీశైలం, డైరెక్టర్ ఆర్ సత్తయ్య, సిహెచ్ శ్రీనివాస్, కే నరేష్, పి సంపత్, జి లక్ష్మణ్, మర్రి నరసింహ, యం మొగులయ్య, ఏ స్వామి, ఎండి షరీఫ్, వెలిమినేటి పెంటయ్య, కె కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పీడిత వర్గాల చైతన్య జ్వాల దొడ్డి కొమరయ్య



రాజపేట,ఏప్రిల్ 3(నిజంచెపుతాం)తెలంగాణ పీడిత, అణగారిన వర్గాల చైతన్య జ్వాల దొడ్డి కొమరయ్య అని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ కురుమ అన్నారు. దొడ్డి కొమరయ్య జయంతిని పురస్కరించుకొని గురువారం రాజపేట మండల కేంద్రంలో గాంధీ చౌరస్తాలో దొడ్డి కొమరయ్య చిత్రపటానికి మండల కురుమ సంఘం ఆధ్వర్యంలో పూలమాలవేసి,నివాళులు అర్పించి, 98వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సందర్భంగా జూకంటి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ భూమికోసం,భుక్తి కోసం,వెట్టిచాకిరి విముక్తి కోసం, దొడ్డి కొమరయ్య సాగించిన పోరాటం అజరామమైందన్నారు. పీడిత వర్గాల విముక్తి కోసం ఆ మహనీయుడు చేసిన త్యాగాన్ని వెలకట్టలేమన్నారు. దొడ్డి కొమరయ్య పోరాట స్ఫూర్తితో తెలంగాణ సమాజం ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కురుమ సంఘ అధ్యక్షుడు వస్పరి సుధాకర్ కురుమ,మండల కురుమ సంఘం నేతలు రేగు సిద్ధులు,గవ్వల సిద్ధేశ్వర్,ఎమ్మ శ్రీను,రేగు శ్రీశైలం, కాకల్ల ఉపేందర్, కాకల్ల నవీన్, కోరే వెంకటేష్, వస్పరి సిద్ధులు,సీనియర్ జర్నలిస్టు మీస వెంకటేష్,సిపిఐ మండల నాయకులు చిగుళ్ల లింగం తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయము ప్రచార రథం ప్రారంభం

నారాయణపురం నవమ వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని స్థానిక రామలింగేశ్వర ఆలయంలో ఈరోజు గోడపత్రికను ఆవిష్కరించడం జరిగింది.అనంతరం ప్రచార రథాన్ని ప్రారంభించటం జరిగింది.ఈనెల 5వ తేదీ నుండి 7వ తేదీ వరకు శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో సీతారాముల కల్యాణము చేయుటకు సన్నహాలు జరుగుచున్నవి.గ్రామ భక్తులు గ్రామేతర భక్తుల విరాళాలతో శ్రీ సీతారామ చంద్రస్వామి వారి కల్యాణ మహోత్సవములు అంగరంగ వైభవముగా జరుపుటకు సన్న హాలు జరుగుచున్నవి.భక్తుల అభి ఇష్టం దాతల సహకారం తో రామాలయం ముందు ద్వారపాలకుల విగ్రహాలు శివాలయం ప్రక్కన పార్వతీదేవి విగ్రహం ప్రతిష్టించటం జరుగుతున్నది.ఈ సందర్భంగా గోడపత్రికను ప్రచార రథాన్ని ప్రారంభించటం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ వడ్డేపల్లి రాములు సాగర్,పంచాయతీ కార్యదర్శి పగిలి శ్రీనివాస్,ఆలయ కమిటీ పూజారి దేవరకొండ హరికృష్ణ చార్యులు,సభ్యులు మ%శీ%దుగుల బాలకృష్ణ,మోగుదాలసత్తయ్య గౌడ్,వీరమల్ల ఓంకార్ గుప్తా,తెలంగాణ బిక్షం,ఏపూరి సతీష్,పాశం కృష్ణ యాదవ్,రాసాల యాదయ్య సాగర్,బాకారము నాగరాజు సాగర్,పాలకూరల గిరి గౌడ్,పాలకూర సతీష్ గౌడ్,పాలకూరల యాదగిరి గౌడ్,(సూర్య),ఇడుకుల సురక్షితం గుప్తా,ఏపూరి గోపాలు,దీటి నరసింహ,ఏర్పుల సైదులు,ముత్యాల చంద్రకాంత్,తదితరులు,పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో ప్రశ్నిస్తే ముందస్తు అరెస్టులా...

## -అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు.
## - హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్.సి.యు) ప్రభుత్వ భూమిని వేలం వేయదు.
## - ప్రభుత్వ నిర్ణయాన్నిఉ పసంహరించుకోవాలి
## - ముందస్తుగా అరెస్టు అయిన నాయకులను వెంటనే విడుదల చేయాలి
## - ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చింతల శివ,లావుడియ రాజు

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఏప్రిల్ 03(నిజం చెపుతాం)హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూమిని ప్రభుత్వం అమ్మోద్దని నిర్ణయాన్ని వెంటనే వెనక్కు తీసుకోవాలని విద్యార్థి సంఘాల చలో సెక్రటేరియట్ పిలుపు మేరకు ముందస్తుగా అరెస్ట్ అయిన విద్యార్థి నాయకులను విడుదల చేయాలని జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చింతల శివ లావుడియ రాజు అన్నారు. గురువారం రోజున భువనగిరి జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవనంలో విలేకరుల సమావేశం మాట్లాడుతూ...హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూమిని వేలంపాట విరమించుకోవాలని, ప్రభుత్వం నిర్ణయం వెంటనే ఉపసంహరించుకోవాలని ప్రభుత్వం యొక్క వైఖరి విడాలని,హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాల భూముల వేలను ఆపాలని వందలాది మంది పోలీసులు,జేసీబీలు, బుల్డోజర్లతో వేలాది వృక్షాలను నెల కూర్చడంతో పాటు, నెమళ్ళు,దుప్పులు,జింకలు అరుదైన పక్షి జతులను అక్కడి నుంచి తరలించే యత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజా పాలన ప్రభుత్వం రాష్ట్రంలో ఏడవ గ్యారెంటీ ప్రజాస్వామ్యాన్ని కల్పిస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం రోడ్లమీద వచ్చి నిరసన తెలియజేస్తే ఎక్కడికి అక్కడ అరెస్టులు వేసి నిర్బంధాలను కొనసాగించడం జరుగుతుంది. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తున్నాం, ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వేలాది మంది మేధావులను తయారు చేసే యూనివర్సిటీ భూములను వేలం వెయ్యడం సరైన నిర్ణయం కాదని వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలినీ ప్రభుత్వంనీ డిమాండ్ చేశారు. ప్రభుత్వ మొండివైఖరిని నిరసిస్తూ గురువారం రోజు ఎస్ఎఫ్ఐ ఇతర విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఛలో సెక్రటేరియట్ను పిలుపునివ్వడం జరిగింది. ముందస్తుగా జిల్లాలో తెల్లవారు జామున నుండి విద్యార్థి సంఘ నాయకులను అరెస్టు చేయడం జరిగింది.ఎస్ఎఫ్ఐ జిల్లా వ్యాప్తంగా నాయకులను చౌటుప్పల్,



వలిగొండ,ఆలేరు,రామన్నపేట,బొమ్మలరామారం, బీబీనగర్,పోచంపల్లి అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లకు తరలించారు, వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేయడం జరుగుతుంది. అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు ప్రభుత్వం ఇదే వైఖరిని అవలంబిస్తే రానున్న రోజుల్లో గత ప్రభుత్వం పట్టిన గతే ఈ ప్రభుత్వాన్ని కూడా పడుతుందని హెచ్చరించారు, రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ఎలుకలు కలుపుతానన్న నెలకొల్పుతాను అన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందస్తుగా ఎందుకు అరెస్ట్ చేస్తున్నావని ప్రశ్నించారు కావున ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించడం జరుగుతుంది.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం...

సంస్థాన్ నారాయణపురం,ఏప్రిల్3,(నిజం చెపుతాం):మునుగోడు నియోజకవర్గం లో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఎమ్మెల్యే సహకారమతో గ్రామాలలో ప్రజా సమస్యల పరిష్కారం అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కరించే విధంగా నిరంతరము కృషి చేస్తూ ఉంటే బిజెపి నాయకులు కావాలని తప్పుడు ప్రచారంతో ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి తప్పుదారి పట్టిస్తున్నారని మహాలక్ష్మి పథకం,గృహ జ్యోతి పథకం,రైతు భరోసా,రైతు రుణమాఫీ,సన్నబియ్యం పంపిణీ,తెల్ల రేషన్ కార్డు,ఇందిరమ్మ ఇండ్లు,ఇలాంటి సంక్షేమ పథకాలను అందించిన ఘనత కాంగ్రెస్ దేనిని చెప్పారు.బీసీలకు విద్య ఉద్యోగ రంగాలలో 42 శాతం రిజర్వేషన్లు అమలుపరిచే విధంగా బిజెపి శ్రేణులు కృషి చేయాలని చెప్పారు.మంత్రి పదవి పై ఉన్న జాస ప్రజలపై లేదనడం విడ్డూరంగా ఉందని వాస్తవాలను చూస్తూ ఇలా మాట్లాడడం సరికాదని,రాజగోపాల్ రెడ్డి కి మంత్రి పదవి వస్తే నియోజకవర్గం అన్ని రంగాలలో మరింత అభివృద్ధి చెంది మెరుగైన మౌలిక వసతులు పేద ప్రజల సంక్షేమం విద్య వైద్యం ఉద్యోగం రైతాంగ కూలీలసంక్షేమం కొరకు కృషి చేస్తున్నారని చెప్పారు.బిజెపి నాయకులు శ్రీ గంగిడి మనోహర్ రెడ్డి వాస్తవాలను మాట్లాడడం మంచిదని ఈ సందర్భంగా చెప్పారు.నియోజకవర్గ వ్యాప్తంగా వేసవి కాలంలో మంచినీటి అద్దడిని అరికట్టడం కోసం తన సొంత నిధులతో గ్రామ గ్రామాన మంచినీటి బోర్లు వేయించి ప్రజలకు దాహార్తి తీర్చే విధంగా కృషి చేస్తున్నారని ఇది గమనించి మాట్లాడడం మంచిదని ఈ సందర్భంగా చెప్పారు.నియోజకవర్గంలో విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం శ్రీశైలం ఎస్ఎల్బీసీ స్వరంగం ద్వారా మునుగోడు నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేసే దిశగా ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని వైద్య రంగాన్ని విద్యారంగాన్ని రహదారుల వ్యవస్థను పోడు భూముల సమస్య పరిష్కరించే విధంగా అధికారులతో రివ్యూ చేస్తూ పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నారని,ప్రతి విషయాన్ని ప్రభుత్వం దృష్టికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ప్రత్యేకమైన నిధులతో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి పరిచే దిశగా పనిచేస్తున్నారని విమర్శలుమాని అభివృద్ధికి కృషి చేయడం మంచిదని ఈ సందర్భంగా డిసిసి ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ మాట్లాడుతూ చెప్పారు.విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎం డి అక్బర్ అలీ,మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ,కాంగ్రెస్ జిల్లా నాయకులు కుక్కల



నరసింహ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఘన%శీ% అంజయ్య,రత్తుపల్లి యాదయ్య,యూత్ కాంగ్రెస్ మండల సెక్రెటరీలు ఉప్పల నాగరాజు,కొండ నవీన్ గౌడ్,ఈద శంకరయ్య,మాజీ గ్రామ అధ్యక్షులు,చిలువేరు కృష్ణ,చిలువేరు అంజయ్య,గుండమల మల్లేష్,సింగం కృష్ణ,రేవనపల్లి గోపాలు,చిలువేరు నరసింహ,ఈసం బన్నీ,వలిగొండ మాధవులు, తదితరులు,పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ దేశంలోనే చారిత్రాత్మక నిర్ణయం

## - పేదల కడుపు నింపేందుకే సన్న బియ్యం పంపిణీ.
## - ప్రజా పాలనలో అందరికీ ఆహార భద్రత - శాసనసభ్యులు నేనవత్ బాలు నాయక్లి

డిండి ఏప్రిల్ 03, నిజం చెపుతాం:- డిండి(గుండ్ల పల్లి) మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని నేడు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి , జిల్లా %ూూా% మౌనిక తో కలిసి ప్రారంభించి,లబ్ధిదారులకు స్వయంగా బియ్యం పంపిణీ ప్రారంభోత్సవం చేసిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ ఈ సందర్భంగా శాసనసభ్యుడు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఉద్దేశ్యం, సామాన్య ప్రజలకు ఆర్థిక భారం తగ్గించి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా చేయడమే. సన్న బియ్యం పథకం ద్వారా ప్రతి అర్హత కుటుంబం, నాణ్యమైన బియ్యాన్ని ఉచితంగా పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది అన్నారు.ప్రతి పేద కుటుంబం ఆకలికి గురికాకుండా, పోషకాహారాన్ని సమృద్ధిగా అందుకునేలా ఈ పథకం రూపొందించబడింది అన్నారు.సన్న బియ్యం పంపిణీలో ఎలాంటి అవకతవకలు జరగకుండా ప్రతి లబ్ధిదారునికి హక్కు ఉన్న వారికి సహాయం అందేలా అధికారులను పర్యవేక్షించమని అన్నారు.అనంతరం ఎమ్మెల్యే ప్రజలతో సమావేశమై వారి సమస్యలను తెలుసుకొని బియ్యం సరఫరా విధానం, నాణ్యతపై లబ్ధిదారుల అభిప్రాయాలు స్వీకరించి, అవసరమైన చోట్ల మెరుగుదల కోసం అధికారులను ఆదేశించారుఅర్హత కలిగిన ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాంతెలంగాణ రాష్ట్రంలో అర్హత కలిగిన వారందరికీ రేషన్ కార్డులు పంపిణీ చేస్తాం.ఇది నిరంతర



ప్రక్రియ అని,రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో పాటు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇచ్చే కార్యక్రమం చేపట్టడం జరిగింది అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ,%ూూా% మౌనిక ,%=ఋా% రమణా రెడ్డి,%ఋూా% హరీష్, తహసీల్దార్ అంబటి ఆంజనేయులు, ఎంపిడిఓ,%ఋజూ% హన్మంతు శ్రీనివాస్ గౌడ్, మండల అధికారులు, డిండి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేష్ రెడ్డి, సీనియర్ నాయకులు



చింతలపూడి భాస్కర్ రెడ్డి,యాదగిరి రావు, తూమ్ బుచ్చి రెడ్డి, తూం సుమిత్ రెడ్డి, డీలర్ల సంఘం అధ్యక్షులు బద్దెల శ్రీనివాస్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గడ్డమీద సాయి, డిండి మైనారిటీ అధ్యక్షులు షేఖ్ ఉమర్, శైలేష్,సర్వయ్య నాయక్, బాధ్య నాయక్, రేఖ్య నాయక్,వెంకటయ్య, రేషన్ డీలర్లు మంజుల శ్రీనివాస్, వెంకటయ్య, ఆనంద్, రవి, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామపార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, లబ్ధిదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా దొడ్డి కొముర‌య్య 98వ జయంతి

వలిగొండ ఏప్రిల్ 3 (నిజం చెపుతాం)తెలంగాణ సాయుధ పోరాట యోధుడు తొలి అమరుడు దొడ్డి కొమురయ్య కురుమ 98వ జయంతి వలిగొండ పట్టణ కేంద్రంలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని పూలమాల వేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కంకల కిష్టయ్య, ఎమ్మె లింగస్వామి, కురుమ సంఘం మండల అధ్యక్షుడు ఎమ్మె లక్ష్మయ్య, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ భీమా నాయక్, శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి గుట్ట చైర్మన్ నరేష్ రెడ్డి, మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజు, కుంభం విద్యాసాగర్ రెడ్డి కుంభం వెంకట్ పాపిరెడ్డి, మాజీ సర్పంచులు పబ్బు ఉపేందర్ బోస్, బోల్ల లలితా శ్రీనివాస్, ఉలిపే మల్లేశం, గరిసె రవి, బీసీ సంఘం అధ్యక్షుడు సాయిని యాదగిరి, బత్తిని లింగయ్య, బత్తిని సహదేవ్, కొండూరు భాస్కర్, చిట్టెడు జనార్ధన్ రెడ్డి, గూడూరు శివశాంత్ రెడ్డి, పలుసం సతీష్ గౌడ్, చెరుకు శివయ్య, గుర్రం లక్ష్మారెడ్డి, కాసుల వెంకన్న, పాలకూర వెంకన్న, ఈతాప రాములు, ఎమ్మె మల్లేశం, ఎమ్మె లచ్చయ్య, పాశం స్వామి, ఎమ్మె కుమార్, ఎమ్మె శేఖర్, బచ్చె చంద్రమౌళి, తుమ్మల శ్రీనివాస్, ఐటిపాముల రవీందర్, బత్తిని సత్యనారాయణ, బుగ్గ ఉదయ్, బాతరాజు బాల నరసింహ, మైసొళ్ల యాదగిరి, మైసొళ్ల ప్రవీణ్, మోటే పరంధాములు, బత్తిని వరుణ్,



కొండూరు సాయి, రాపోలు శ్రీనివాస్, ఉక్కుర్తి స్వామి, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, కురుమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల కడుపు నింపేందుకే సన్న బియ్యం పంపిణీ

### -భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి

వలిగొండ ఏప్రిల్ 3 (నిజం చెపుతాం)రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని గురువారం మండల కేంద్రంలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నెలకొల్పిన సంక్షేమ పథకాల ఉద్దేశ్యం సామాన్య ప్రజలకు ఆర్థిక భారం తగ్గించి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా చేయడమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. సన్న బియ్యం పథకం ద్వారా రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబం నాణ్యమైన బియ్యాన్ని ఉచితంగా పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుదని అన్నారు. ప్రతి పేద కుటుంబం ఆకలి తీర్చాలనే సదుద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి ఈ పథకానికి నాంది పలికారని అన్నారు. దొడ్డు బియ్యం లబ్ధిదారులు తినకుండా దళారులకు అమ్ముకునే పరిస్థితి వచ్చిందన్నారు. ఎలాంటి అవకతవకలు జరగకుండా పేదవాడి కడుపు నింపడం కోసం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని సరఫరా చేస్తామని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేసి, ఎల్ఓసి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. అర్హత కలిగిన ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ వికాసం రుణాలు ఇస్తామని, తెలంగాణ రాష్ట్రంలో అర్హత కలిగిన వారందరికీ రేషన్ కార్డులు పంపిణీ చేస్తామని ఇది నిరంతర ప్రక్రియ అని ఈ సందర్భంగా తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళల కోసం ఉచిత బస్సు సౌకర్యం, ఉచిత కరెంటు కల్పించడంతో పాటు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇచ్చే కార్యక్రమం చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో, డిసిఎస్ఓ వనజ, తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపిడిఓ జితేందర్ రెడ్డి, మండల అధికారులు, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి, మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, పట్టణ అధ్యక్షులు కంకల కిష్టయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బీమా నాయక్ శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి గుట్ట చైర్మన్ నరేష్ రెడ్డి నూతి రమేష్, పబ్బు ఉపేందర్ బోస్, గొల్ల శ్రీనివాస్ గరిసె రవి సాయిని యాదగిరి బత్తిని లింగయ్య బత్తిని సహదేవ్, కొండూరు భాస్కర్, చిట్టేడి జనార్దన్ రెడ్డి, గూడూరు శివశాంత్ రెడ్డి, పలుసం సతీష్ గౌడ్, చెరుకు శివయ్య, గుర్రం లక్ష్మారెడ్డి, కాసుల వెంకన్న, ఉక్కుర్తి స్వామి, కొండూరు సాయి వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## ఎమ్మెల్యే సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత



మునుగోడు ఏప్రిల్ 03 (నిజం న్యూస్): మునుగోడు మండలం ఊకొండ గ్రామంలోని మన ప్రియతమ నాయకులు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన సీఎం రీలీఫ ఫండ్ చెక్కులను ఉకోండి గ్రామానికి చెందిన కొండ నాగరాజు .. 30500 రూపాయలు బొమ్మగోని వసంత%ష%/రామచంద్రం... 20000 రూపాయలు చెక్కులను అందజేసిన లిమునుగోడు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భీమనపల్లి సైదులు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మేడి యాదయ్య నాగలక్ష్మి, మాదగోని రుషి గౌడ్ తదితరులు పాల్గొన్నారు...

## సమావేశానికి హాజరైన నల్గొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి




మునుగోడు ఏప్రిల్ 03 (నిజం న్యూస్): నల్లగొండ పట్టణంలోని మంత్రి క్యాంప్ కార్యాలయం లో నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ తొలి కార్యనిర్వాహక సమావేశం నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి నేతృత్వంలో నిర్వహించబడింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మరియు నల్లగొండ జిల్లా ఇన్చార్జ్ పొన్నం తరుణ్ గౌడ్ హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు హరిప్రసాద్ కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. అలాగే, నల్లగొండ జిల్లా లోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల అధ్యక్షులు, జిల్లా ఉపాధ్యక్షులు మరియు జిల్లా కమిటీ సభ్యులు,అసెంబ్లీ కమిటీ సభ్యులు,మండల అధ్యక్షులు,మండల కమిటీ సభ్యులు సమావేశంలో పాల్గొన్నారు...

# ఎమ్మార్వోకి వినతిపత్రం అందజేసిన బిజెపి నేతలు

మునుగోడు ఏప్రిల్ 03 (నిజం న్యూస్): రాష్ట్రంలో ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు ఏ ఒక్కటి నెరవేర్చకపోవడంతో మునుగోడు మండలంభారతీయ జనతా పార్టీ ఈ కార్యక్రమ ఇంచార్జి చోల్లేటి బ్రహ్మచారిమునుగోడు మండల అధ్యక్షులు పెంబళ్ల జానయ్య రత్తిపల్లి జక్కలి వారి గూడెం గ్రామ బూత్ అధ్యక్షుల ఆధ్వర్యంలోరేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీ లపై ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించడం జరిగింది. మహిళలకు మహాలక్ష్మి పథకం 2500 వృద్ధులకు 4000 రూపాయలు చదువుకునే విద్యార్థులకు స్కూటీలు పెళ్లయిన ఆడపడుచులకు తులం బంగారం రైతులకు రైతు భరోసా మరియు 2 లక్షల లోపు కాని రైతులు ఎంతోమంది ఉన్నారు రాష్ట్రంలో ఈ హామీలు నెరవేర్చే విధంగా ఈరోజు మేము తీసుకున్న దరఖాస్తులు ప్రజల తరఫున ఎమ్మార్వో కి మరియు



జిల్లా కలెక్టర్ గారికి భారతీయ జనతా పార్టీ మునుగోడు మండల కమిటీ ఆధ్వర్యంలో అందజేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ పగిళ్ల బిక్షం, జిల్లా అధికార ప్రతినిధి మాధ గోని నరేందర్ గౌడ్, నియోజకవర్గ ప్రచార కార్యదర్శి బొబ్బిలి బండారు యాదయ్య, మండల ప్రధాన కార్యదర్శి అక్కినపల్లి సతీష్, మండల ఉపాధ్యక్షులు ఏర్పుల క్రాంతి కుమార్, దళిత మోర్చా మండల అధ్యక్షులు పందుల యాదయ్య, ఓ బి సి మోర్చా మండల అధ్యక్షులు బై కానీ లింగస్వామి, సీనియర్ నాయకులు జిట్టగోని పరమేష, కిసాన్ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి కొండ మల్లేష్ యాదవ్, ఓబీసీ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి నెల్లికంటి రమేష్ యాదవ్, బూత్అధ్యక్షులు జక్కల కృష్ణ, నెల్లి కంటి గణేష్, పోలే వెంకటేశ్వర్లు, జక్కలి సందీప్, ఆవుల మహేందర్, జక్కలి రాకేష్, జక్కల మహేష్, జక్కలి నవీన్, రాస మల్ల సైదులు, పిట్టల రాములు తదితరులు పాల్గొన్నారు...

## ఆరెగూడెంలో ఐకెపి సెంటర్ ప్రారంభోత్సవం



నకిరేకల్ ఏప్రిల్ 3( నిజం చెపుతాం ) తిప్పర్తి మండలం ఆరెగూడెం గ్రామంలో గురువారం ఐకెపి సెంటర్ను ప్రారంభోత్సవం చేశారు ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ బోళ్ల వెంకట్ రెడ్డి డి సి ఓ డి సి సి బి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి మార్కెట్ చైర్మన్ జూకూరి రమేష్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పాదూరి శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ నాయకులు ఊట్కూరి సందీప్ రెడ్డి మామిడాల మాజీ సర్పంచ్ అంబేద్కర్ ఆరెగూడెం మార్కెట్ డైరెక్టర్ సిద్ధికొండల్ ఆరెగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు పెండెం జగన్ కమిటీ సభ్యులు గండు కుటుంబరావు గండు వెంకన్న గండు పుల్లయ్య కొమిరిశెట్టి సైదులు శ్రవణ్ గణేష్ బోర వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## చత్రపతి శివాజీ మహారాజ్ గారి వర్ధంతి వేడుకలు

### - బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్,మండల అధ్యక్షులు ఎల్లంల శ్రీధర్ రెడ్డి

మోటకొండూరు: ఏప్రిల్ 03(నిజం చెపుతాం)మోటకొండూరు మండల కేంద్రంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షులు ఎల్లంల శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో కోట్లాది మంది భారతీయులకు స్ఫూర్తిదాయకుడు మరాఠా యోధుడు,భరత మాత ముద్దు బిడ్డ చత్రపతి శివాజీ మహారాజ్ గారి వర్ధంతి వేడుకను నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్ విచ్చేసి శివాజీ మహారాజ్ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో



పన్నల చంద్రశేఖర్ రెడ్డి,పీసరి తిరుమలరెడ్డి,తండ కృష్ణ,గాజుల బాలరాజు, పల్ల జితేందర్ రెడ్డి,ఆలేటి నాగరాజు,బాల్ద నరసింహ,భూమండ్ల సతీష్,రేగు నాగరాజు, గడ్డం రమేష్,కార్యకర్తలు పాల్గొన్నారు.

## వృధాగా పోతున్న మిషన్ భగీరథ నీరు

### - పట్టించుకోని మిషన్ భగీరథ సిబ్బంది, మున్సిపాలిటీ అధికారులు
### - నీటి వృధాపై వార్డ్ సభ్యుల అగ్రహం



నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఏప్రిల్ 3(నిజం చెపుతాం న్యూస్)
ఒకపక్క ఎండలు రోజుకింత ముదురుతూ కొన్ని గ్రామాల్లో నీటి ఎద్దటి వెలుకుంటుంటే మరికొన్ని చోట్ల మిషన్ భగీరథ సిబ్బంది, మున్సిపాలిటీ సిబ్బంది నిర్లక్ష్యంతో తాగునీరు వృధాగా పోతోంది. నీటి వృధాను అరికట్టాలని వార్డ్ ప్రజలు కోరుతున్నారు. వివరాల్లోకి వెళ్తే.. నర్సంపేట 17 వార్డ్ లో మార్కెట్ సమీపంలో సైడ్ కాలువ వేస్తుండగా మిషన్ భగీరథ పైప్ కి రంధ్రం కావడం తో తాగునీరు వృధాగా పోతున్న అధికారులు పట్టించుకోవడం లేదు. అధికారుల తీరుపై వార్డ్ ప్రజలు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా స్పందించి నీటి వృధాను అరికట్టాలని మిషన్ భగీరథ అధికారులను మరియు మున్సిపల్ అధికారులను కోరారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక కార్యచరణ

–యాదగిరిగుట్ట ట్రాఫిక్ పీఎస్ పరిధి జాతీయ రహదారి 163 పై5 బ్లాక్ స్పాట్స్ గుర్తింపు –యాదగిరిగుట్ట సీఐ రమేష్యాదగిరిగుట్ట,ఏప్రిల్3(నిజంచెపుతాం)యాదగిరిగుట్ట ట్రాఫిక్ పిఎస్ పరిధిలో జాతీయ రహదారి 163 పై 5 బ్లాక్ స్పాట్లను గుర్తించామని సీఐ రమేష్ తెలిపారు. ప్రమాదాలు నివారించుటకు తీసుకోవలసిన జాగ్రత్తలను నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా సిబ్బందిని పిలిపించి ప్రమాదాల నివారణకు సూచనలు రాచకొండ ట్రాఫిక్ పోలీస్ మరియు రాచకొండ రోడ్డు సేఫ్టీ తరపున నివేదించడం జరిగిందిని యాదగిరిగుట్ట ట్రాఫిక్ పోలీస్ పరిధిలో మోటకొండూరు క్రాస్ రోడ్, వంగపల్లి,పెద్ద కందుకూరు రైల్వే గేటు,బహదూర్ పేట ఫ్లైఓవర్,చౌదరి దాబా,మంతపూర్ ఫ్లైఓవర్ బ్లాక్ స్పాట్లను గుర్తించామని ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను నేషనల్ హైవే సిబ్బందికి



తెలియజేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట రూరల్ సీఐ కొండలరావు, ట్రాఫిక్ సీఐ ఎలగొండ కృష్ణ,ఆర్టీవో సాయి కృష్ణ, రోడ్ సేఫ్టీ అథారిటీ రాచకొండ సిబ్బంది సమ్మయ్య, రాచకొండ ట్రాఫిక్ వింగ్ ఆర్ఎస్ఐ సంతోష్ పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు




### -వామపక్ష యువజన విద్యార్థి సంఘాలు ఏఐవైఎఫ్, ఎస్ఎఫ్ఐ

వలిగొండ ఏప్రిల్ 3 (నిజం చెపుతాం)హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములని కాపాడాలని (హెచ్ సి యు) విద్యార్థులపై లాఠీచార్జి నిరసిస్తూ వామపక్ష విద్యార్థి యువజన సంఘాలు చలో సెక్రటేరియట్ పిలుపు సందర్భంగా కార్యక్రమానికి వెళ్ళకుండా తెల్లవారుజామున వలిగొండ పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని ఖండిస్తున్నామని ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి సుద్దాల సాయికుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు లు మండిపడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెచ్ సి యు భూములను అమ్మడాన్ని వెంటనే ఆపాలని, విద్యార్థులపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేసి వారిని జైలు నుండి విడుదల చేయాలని విద్యార్థులపై నిర్బంధం ఆపాలని విద్యార్థులపై లాటిచార్జ్ చేసిన పోలీసులను సస్పెండ్ చేయాలని అన్నారు. ప్రభుత్వానికి ఆదాయం లేకపోతే ప్రత్యామ్నాయ మార్గాలు చూసుకోవాలని లేదా యువతకు నిరుద్యోగులకు నూతన పరిశ్రమల నెలకొల్పడానికి అవకాశాలు కల్పించాలని, వస్తువుల ఉత్పత్తికి సంబంధించిన యూనిట్ల కోసం ప్రోత్సహించాల్సిన అవసరం ప్రభుత్వానికి ఉందని తద్వారా ప్రభుత్వానికి ట్యాక్స్ రూపంలో ఆదాయం సమకూర్తుందని నిరుద్యోగులకు ఉపాధి కల్పించినట్లు అవుతుందని అన్నారు. ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి మైసొల్ల నరేందర్ అరెస్టు అయిన వారు ఉన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

### - పంపిణీ చేసిన గూడూరు మండలం బ్లాక్ కాంగ్రెస్ నాయకులు

గూడూరు ప్రతినిధి ఏప్రిల్ 03 నిజం చెబుతాం గూడూర్ మండల కేంద్రంలోని బ్లాక్ కాంగ్రెస్ ఆధ్వర్యం పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధుల నుండి దామరవంచ లక్ష్మీ తండ కోపుల్ తండా బోల్లెపల్లి గుండంగా గ్రామాలకు రెండు లక్షల రూపాయల చెక్కలు మంజూరి అవ్వగా లబ్దిదారులకి పంపిణి చేసిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి గూడూరు మాజీ ఎంపీపీ సర్పంచ్ నూనావత్ రమేష్ నాయక్ వారితోపాటు రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎం డి యాకుబ్ పాషా కన్నబోయిన వెంకన్న బ్లాక్ వైస్ ప్రెసిడెంట్ పెసరి శివ మాజీ వార్డు సభ్యుడు హెచ్ శివ మండల మల్లేష్ దామరవంచ గ్రామ పార్టీ మాజీ అధ్యక్షులు నూనావత్ శీను మాజీ



ఎంపీటీసీ బోడ భాస్కర్ దారావతు మంజ సంపంగి వెంకన్న మండల యువ నాయకులు దారావతు రమేష్ వాంకుడోత్ చందు కుర్ర నవీన్ బానోతు రవి మాలోతు వీరేష్ బానోతు మోహన్ తదితరులు పాల్గొన్నారు

## పదవి విరమణ అభినందన సభ కార్యక్రమానికి హాజరైన 2005-2006 పదవ తరగతి వేలేరు పూర్వ విద్యార్థులు



వేలేరు మార్చి 3(నిజం న్యూస్ )హన్మకొండ జిల్లా 03.04.2025 పదవి విరమణ కార్యక్రమం సందర్భంగా జి.రంగనాథ్ జడ్.పి.హెచ్.ఎస్ ముచ్చర్ల ఆహ్వానం మేరకు పదవి విరమణ కార్యకరమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది.గతంలో మన వేలేరు గ్రామ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో గౌరిశెట్టి ఈశ్వరయ్య నేతృత్వంలో ఒక మంచి ఉపాధ్యాయుడిగా గుర్తింపు తెచ్చుకొని ముచ్చర్ల గ్రామానికి బదిలీ అయ్యారు, నేడు వారి పదవీ విరమణ సందర్భంగా పాల్గొని శాలువాతో సత్కరించి మెమొంటూను అందించి మిగతా జీవితం ఆనందంగా అష్టైశ్వర్యాలతో గడపాలని కోరుకుంటూన్నామని వారు తెలిపారు. కార్యక్రమంలో 2005-06 పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## చిన్నబోయినపల్లిలో సన్నబియ్యం పథకం ప్రారంభించిన సీతక్క




ఏటూరునాగారం (నిజం చెపుతాం) ఏప్రిల్ 3: ఏటూరునాగారం మండలం, చిన్నబోయిన పల్లి గ్రామంలో రాష్ట్రంలోని ప్రతి నిరుపేద కుటుంబం కడుపు నిండా సన్న బియ్యంతో భోజనం చేయడం లక్ష్యంగా చేపట్టిన సన్న బియ్యం పథకాన్ని గురువారం రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిఎండిసిఎస్ఓ రాంపతి, ప్రజా ప్రతినిధులు, ఎంపీడీవో రాజ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యంతో నిరుపేదల ఇంట్లో ఆనందం

**-జగ్గుతండలో సన్న బియ్యం పంపిణీ ప్రారంభం.**

బయ్యారం:ఏప్రియల్.03.(నిజం చెపుతాం)రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు సన్న బియ్యం రేషన్ కార్డు ద్వారా పంపిణీ చేయడంతో నిరుపేదల ఇంట్లో ఆనందం కలుగుతుందని సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి అన్నారు. గురువారం బయ్యారం మండలంలోని వివిధ గ్రామ పంచాయతీలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుపరుస్తున్న నిరుపేదలకు సన్న బియ్యం పథకాన్ని ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సన్న బియ్యం పథకాన్ని జగ్గుతండ గ్రామంలో పాక్స్ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సన్న బియ్యం శ్రీమంతులే కాదు పేదలు కూడా సన్న బియ్యం తినాలన్నది ప్రజా ప్రభుత్వ ఆకాంక్ష అని ఆహార



భద్రత చట్టం తీసుకువచ్చి,రేషన్ షాపులు ప్రారంభించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని,దేశంలోనే పేదలకు సన్న బియ్యం ఇస్తున్న ఘనత ప్రజా ప్రభుత్వానిదే.పండుగనాడే కాదు..పేదలు ప్రతిరోజూ సన్న బియ్యం తినాలన్న సంకల్పంతో సన్న బియ్యం పథకానికి శ్రీకారం చుట్టాం.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,10 లక్షల ఆరోగ్యశ్రీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 లకే గ్యాస్ సిలిండర్, 2 లక్షల రుణమాఫీ,వరి ధాన్యానికి 500 రూపాయల బోనస్ పథకాలను ఇప్పటికే ప్రారంభించాం.ప్రతినెల రేషన్ కార్డుల ద్వారా సన్నబియాన్ని పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.కొత్త రేషన్ దరఖాస్తు చేసుకున్న వారికీ ఈనెల చివరి వరకు కొత్త రేషన్ కార్డులను వారికి అందజేయడం జరుగుతుందన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల లబ్ధి జరుగుతుంది, ఎవరికైనా అర్హత ఉండి ప్రభుత్వ పథకాలు అందని వారు,ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డుల కోసం అప్లికేషన్ లు పెట్టుకోవచ్చు,సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ కొనసాగుతుందని వారు తెలిపారుఈ కార్యక్రమంలో తిరుమల ప్రభాకర్ రెడ్డి,సూరం సుధాకర్ రెడ్డి తమ్మిశెట్టి వెంకటపతి,మంద నాగరాజు,గుంజ వీరస్వామి,కొండపల్లి లక్ష్మి,ఎల్లవుల మల్లయ్య,పగడాల శ్రీను, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందించిన పృధ్వి యూత్



గూడూరు ప్రతినిధి ఏప్రిల్ 03 నిజం చెబుతాం గూడూరు మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో మేరుగు రాజు కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మరణించడం జరిగింది వారి కుటుంబానికి పృధ్వి యూత్ ఆధ్వర్యంలో 15000 ఆర్థిక సాయం చేయడం జరిగింది ...అలాగే పృధ్వి యూత్ ఆధ్వర్యంలో ఇంకా చాలా కార్యక్రమాలు చేయడం జరిగింది. కొద్ది రోజుల క్రితం మరొక ఇద్దరు మరణించడం జరిగింది వారికి కూడా ఇవ్వడం జరిగింది మడి పెద్ది భద్రమ్మ కి 3000 ఆర్థిక సాయం చేయడం జరిగింది అలాగే ఆగబోయిన పెద్ద బుచ్చమ్మ కి 3000 ఆర్థిక సాయం చేయడం జరిగింది ఇలాగే ముందు ముందు ఇంకా మరెన్నో మంచి పనులు చేయాలని అనుకుంటున్నాము పృధ్వి యూత్ తరపున ఇంకా మంచి కార్యక్రమాలకు ముందుండి నడుపుతాం

# ప్రజా పాలనలోనే వర్కింగ్ జర్నలిస్టులకు న్యాయం చేస్తాం

**- వర్కింగ్ జర్నలిస్టుల చిరకాల ఆకాంక్షను నేరవేర్చుతాం ..**

**- రాష్ట్ర మంత్రివర్యులు సీతక్క..**

కొత్తగూడ మండల రిపోర్టర్ ఏప్రిల్ 3(నిజం న్యూస్ )ప్రజా పాలన లోనే వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తామని, అదేవిధంగా వర్కింగ్ జర్నలిస్టుల యొక్క చిరకాల ఆకాంక్ష అయిన ఇళ్ల స్థలాల మంజూరు సమస్యను కూడా పరిష్కరిస్తామని రాష్ట్ర మంత్రి సీతక్క పేర్కొన్నారు. గురువారం నాడు టీయూడబ్ల్యూజే (ఐజేయు) కొత్తగూడ మండల కమిటీ ఆధ్వర్యంలో వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరుతూ స్థానిక శాసన సభ్యురాలు, రాష్ట్ర మంత్రివర్యులు సీతక్కకు ములుగు క్యాంప్ కార్యాలయంలో ఐజేయు సభ్యులు కలిసి వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించినటువంటి వర్కింగ్ జర్నలిస్టులను అన్యాయాలకు గురి చేసినటువంటి దుస్థితి గత



పాలకులదేనని, కెసిఆర్ కు వత్తాసు పలికే కొన్ని మీడియా యాజమాన్య సంస్థలతో కుమ్మక్కై మీడియా రంగాన్ని అనేక విభాగాలుగా విభజించి ఫోర్త్ ఎస్టేట్ అనే రంగాన్ని పూర్తిగా కనుమరుగు అయ్యే విధంగా వ్యవహరించిన తీరు నాటి పాలకుల పాపమేనని, కచ్చితంగా వర్కింగ్ జర్నలిస్టులకు కాంగ్రెస్ ప్రభుత్వం లోనే ఇళ్ల స్థలాల మంజూరు,ఆరోగ్యశ్రీ ,హెల్త్ కార్డుల మంజూరు, వర్కింగ్ జర్నలిస్టులకు ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని కల్పించే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు మరియు మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి సారథ్యంలో విధి విధానాలు చేపడుతున్నామని, కచ్చితంగా వర్కింగ్ జర్నలిస్టులకు చిరకాల ఆకాంక్ష కోరికైనా ఇళ్ల స్థలాల మంజూరుకు కచ్చితంగా తన వంతు కృషి ఉంటుందని అన్నారు.. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే (ఐజేయు) కొత్తగూడ మండల అధ్యక్షుడు ఎస్. కె .సల్మాన్ పాషా, జిల్లా నాయకులు శెట్టి పరశురాం, మహమ్మద్ అజ్మీర్, మండల ఉపాధ్యక్షులు గోగు విజయ్ కుమార్, దేశ వెంకటేశ్వర్లు, మండల ప్రచార కార్యదర్శిలు తీగల ప్రేమ్ సాగర్, ఈక నరేష్, ఉబ్బని శ్రీహరి, గంగిశెట్టి రాకేష్ వర్మ, ముఖ్య సలహాదారులు బొజ్జ సునీల్, యూనియన్ నాయకులు చాపల శ్రీనివాస్, నాంపల్లి రాజ్ కుమార్, తాటి సుదర్శన్, బిక్షపతి, గట్టి సుధాకర్, అశోక్, దేవేందర్, తదితరులు పాల్గొన్నారు...

## సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మకం



తొర్రూరు ఏప్రిల్ 03 (నిజం చెప్పుతాం)సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మకమని డిప్యూటీ తహసిల్దార్ నరసయ్య అన్నారు. గురువారం మండలంలోని వెలికట్ట గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని స్థానికులతో కలిసి డిటి ప్రారంభించారు.సందర్భంగా ఆయన మాట్లాడుతూ..దేశవ్యాప్తంగా ఎక్కడా లేని సన్న బియ్యం పంపిణీ తెలంగాణలో ప్రారంభమైందని తెలిపారు. ప్రతి వ్యక్తి కడుపునిండా తినాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తుందని పేర్కొన్నారు. తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు సంబంధించి ప్రతి ఒక్కరికీ 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు ప్రతి కంఠం దేవేందర్ రాజు మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు దీకొండ శ్రీనివాస్, నాయకులు అనపురం వెంకన్న గౌడ్, వీరమనేని రాజు ,కుమార్ దీకొండ ఎల్లన్న తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో ఘనంగా గోర్ బోలి దినోత్సవం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 03,(నిజం న్యూస్)గోర్ సభ జాతీయ కమిటీ పిలుపుమేరకు గోర్ బోలి (బోర్ భాష) దినోత్సవం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని సేవాలాల్ ఆడిటోరియంలో అర్జున్ అధ్యక్షతన ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోర్ బోలి సంస్కృతి సాంప్రదాయాలు పరిరక్షించి అభివృద్ధి చేయడంలో కృషి చేసిన డాక్టర్ నెహ్రూ నాయక్. ఎంపీడీవో సురేందర్ నాయక్. డాక్టర్ వీరన్న నాయక్, సంఘసంస్కర్త వాల్య నాయక్, డాక్టర్ సురేందర్, డాక్టర్ అర్జున్ గార్లకు రాష్ట్ర కన్వీనర్ మంగీలాల్ నాయక్ గారు డాక్టర్ నెహ్రూ నాయక్. జిల్లా అధ్యక్షులు అర్జున్ చౌహాన్ చేతుల మీదుగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, మన భాషలోనే మన బతుకు ఉన్నది, మన భాషలోనే మన జీవితం ఉన్నది, మన భాషలోనే సంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలు ఉన్నాయి. భాష బతికుంటేనే గోర్ జాతి బతుకుతుంది అని బంజారా జాతికి సందేశం ఇచ్చి నిజం చేయడానికి కృషిచేసిన బొర్బోలి పితామహుడు భూమిపుత్ర మోహన్ నాయక్. మాటలను గుర్తు చేశారు. నిజంగానే మన గూర్బోలి భాషను కాపాడుకోవడానికి ఉద్యోగులు ఉపాధ్యాయులు పండిత పామర గోర్ సమాజమంతా పాటుపడాలని జాతికి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా సభ ఈ క్రింది తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించింది.ఇంట బయట ఇద్దరు కలిసిన ప్రతిచోట తప్పకుండా బోర్ గోలీలోనేమాట్లాడాలి.ఇప్పటినుండి పిల్లల పేర్లు మన పూర్వీకుల పేర్లనే పెట్టాలి. అవకాశమున్నవాళ్లు తమ పేర్లు మార్చుకోవాలి.పెండ్లిలు పేరంటాలు శుభకార్యాలలో గోర్ పాటలనే వాడుకోవాలి, ఇతర భాష పాటలకు బదులుగా మన సాంప్రదాయ పురాతన గాథలను కథలను భావితరాలకు అవి తెలిసేటట్టు చేయాలి.మరుగున



పడిపోతున్న మనసంస్కృతి,సాంప్రదాయాలు ఈ తారానికి తెలియచేయడానికి బాట్ దాడి సోదరులతో కచేరీలు ఏర్పాటు చేయాలి.

## గురుకులాల దరఖాస్తు గడువు పొడిగింపు




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 03,(నిజం న్యూస్).
తెలంగాణ జ్యోతిబా పులే బీసీ గురుకులాలకు (6,7,8,9) తరగతుల బ్యాక్ లాగ్ సీట్ల కోసం దరఖాస్తు గడువు మార్చి 31తో ముగిసింది. కాగా అభ్యర్థుల విజ్ఞప్తి మేరకు ఏప్రిల్ 6 వరకు దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని పొడిగించినట్లు గురుకులాల జిల్లా కన్వీనర్ బియ్యని సుజాత వెల్లడించారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వారు కోరారు.

# బంచరాయితండ రోడ్డుపై తండావాసుల ఆగ్రహ జ్వాలలు

**- 80 లక్షల నిధులు ఎక్కడ? తక్షణమే బీటీ రోడ్డు పనులను ప్రారంభించాలి.**

**- కాంట్రాక్టర్ కు మద్దతు తెలుపుతున్న అధికారులు నాయకులు.**

**- ఎన్నిసార్లు మొరపెట్టుకున్న బంచరాయితండ బీటీ రోడ్డు సమస్యను పరిష్కరించరా? భానోత్ దేవేందర్ ఆవేదన.**

**- సమస్యను పరిష్కరించకుంటే ఉద్యమానికి సిద్ధం అవుతామని హెచ్చరిక.**

**- బంచరాయితండ గ్రామస్తుల మీద సవితి తల్లి ప్రేమ ఎమ్మెల్యే రామచంద్రనాయక్.**

**- తండ గ్రామవాసులు బానోత్ దేవేందర్, మాలోత్ సుధాకర్ ఆవేదన.**

**- 80 లక్షల బీటీ రోడ్డు పనులు గుత్తేదారి నిర్లక్ష్యంతో అర్థాంతరంగా నిలిచిపోయాయి.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 03,( నిజంన్యూస్) డోర్నకల్.నియోజకవర్గంలోనికురవి మండలం, కొత్తూరు జి శివారు బంచరాయితండ గ్రామస్తులు తీవ్ర ఆగ్రహంతో ఉగ్రముద్ర ధరించారు. 2023–24 సంవత్సరానికి ఎస్ డి ఎఫ్ నిధుల ద్వారా మంజూరైన 80 లక్షల బీటీ రోడ్డు నిర్మాణం పూర్తికాకపోవడం, అధికారుల స్పందన లేకపోవడం ప్రజలను ఆగ్రహానికి గురిచేస్తోంది. గుత్తేదారు గార్లపాటి వెంకటరెడ్డి నిర్లక్ష్య ధోరణితో రోడ్డు పనులు ప్రారంభమైనప్పటికీ తాత్కాలికంగా చేపట్టి ఆపై పూర్తి స్థాయిలో నిలిపివేయడం తండా ప్రజలకు తీవ్ర నిరాశ కలిగించింది.
"పేపర్లలో వార్తలు రాసినా స్పందించని అధికారులు %–% నిద్ర లేవని ప్రజాప్రతినిధులు!"
గ్రామస్థులు ఎన్నిసార్లు అధికారులను, ప్రజా ప్రతినిధులను కోరినా ఇప్పటికీ పనులు పూర్తవ్వలేదు. బొడ్రాయి నుండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు వరకు రోడ్డు నిర్మాణం జరగాల్సి ఉండగా, ప్రాథమిక స్థాయిలో కొంత భూసంస్కరణ చేసి అక్కడే వదిలేశారు. ఈ రోడ్డును వర్షాకాలంలో రైతులు, గ్రామస్థులు ఉపయోగించలేని స్థితికి తీసుకువచ్చారు. మొన్నే పేపర్లలో సమస్య ప్రచురితమైనా కూడా అధికారులు నిద్రలేచే పరిస్థితి లేదు. ఎమ్మెల్యే, ఎంపీ, స్థానిక అధికారులుపట్టించుకోకపోవడంతోతండాప్రజలువీరంగంసృష్టించేందుకుసిద్ధమవుతున్నారు."రోడ్డు పనులు తక్షణమే ప్రారంభించాలి లేకపోతే ఎమ్మెల్యే కార్యాలయాన్ని ముట్టడిస్తాం!"



తండా ప్రజల అసహనం రోజురోజుకు పెరుగుతోంది. స్థానిక నాయకులు భానోత్ దేవేందర్, మాలోత్ సుధాకర్, లూనావత్ వీరన్న లు తీవ్రంగా స్పందిస్తూ, "అధికారులు గడప దాటి రాని నాయకులు వీళ్లు ప్రజాసేవకులా? ఎన్నికల సమయంలో ఓట్లు వేయించుకునేందుకు తండాకు పరుగులు తీసే నాయకులు, ఇప్పుడు మా బాధలు పట్టించుకోరా?" అంటూ మండిపడ్డారు. గ్రామస్తుల సహనం కరిగిపోయిందని, వెంటనే రోడ్డు పనులు తిరిగి ప్రారంభించకపోతే, ఎమ్మెల్యే ఇంటిని ముట్టడిస్తామని, సంబంధిత అధికారుల కార్యాలయాలను ముట్టడిస్తామని తెలిపారు.
"వర్షం పడితే బురద... రైతుల బాధలు అధికం"
ఈ రోడ్డుపై వర్షం పడితే కాల్లు మోకాళ్ల వరకూ బురదలో కూరుకుపోతున్నాం. రైతన్నలు పొలాలకు వెళ్లేందుకు యూరియా, ఇతర ఎరువులు తీసుకెళ్లడం కష్టమైంది. మట్టి సరిగా వేయకుండా, స్థిరమైన భూమి తయారు చేయకుండా గుత్తేదారు తమ కమీషన్ల కోసం తాత్కాలికంగా పనులు చసిచేతులుదులుపుకున్నారనిఆరోపిస్తున్నారు."ఎన్నికల ముందు వచ్చిన ఎమ్మెల్యే రామచంద్రనాయక్ మా సమస్యలను పరిష్కరించడానికి కనపడరా?"ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే రామచంద్రనాయక్ గ్రామంలో వచ్చి రైతన్నల సమస్యలు వింటానని, అన్నీ పరిష్కరిస్తానని హామీలు గుప్పించారని, ఇప్పుడు మాత్రం తండా గ్రామాన్ని పూర్తిగా మర్చిపోయారని గ్రామస్థులు తీవ్రంగా మండిపడుతున్నారు. "ఓట్ల కోసం పరుగు తీసిన నాయకులు, ఇప్పుడు మా రోడ్డు పని చూసే సమయం కూడా లేదా?" అని నిలదీశారు."ప్రభుత్వ నిధుల దుర్వినియోగం %–% విచారణ జరిపించాలి"80 లక్షల నిధులు కేటాయించాక కూడా పనులు పూర్తి కాకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది. నిధులు ఎటూ పోయాయో, ఎవరి ఖాతాల్లోకి వెళ్లాయో తేల్చాలని, గుత్తేదారిపై విచారణ జరిపించి కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. "పనులు చేయకుండా బిల్లులు ఎత్తేసిన దళారీ వ్యవస్థను బహిర్గతం చేయాలని" ప్రజలు కోరుతున్నారు."ప్రజల సహనం ఇక కరిగిపోయింది %–% తక్షణమే స్పందించకపోతే తీవ్ర పరిణామాలుతప్పవు"అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించకపోతే తండా ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమానికిసిద్ధమవుతున్నారు. ఎమ్మెల్యే కార్యాలయం, సంబంధిత అధికారుల ఇండ్లను ముట్టడించి నిరసన వ్యక్తం చేస్తామని హెచ్చరించారు. "ఇక మేము మాటలు వినే పరిస్థితిలో లేం. చర్యలు తీసుకోకపోతే ఉద్యమాన్ని పెనుగులాటగా మార్చుతాం" అంటూ గ్రామస్తులు ఉద్యమానికి సిద్ధమయ్యారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# సెంట్రల్ యూనివర్సిటీ లో లాఠీచార్జి ని నిరసిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం...

తొర్రూరు ఏప్రిల్ 03(నిజం చెప్పుతాం) హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో భూముల అమ్మకాన్ని నిరసిస్తూ ఆందోళన చేస్తున్న విద్యార్థులపై పోలీసులు విచక్షణా రహితంగా లాఠీచార్జి చేశారని దీనిని నిరసిస్తూ ఈరోజు తొర్రూరు పట్టణంలో బీజేవైఎం అర్బన్ అధ్యక్షుడు శీలం శ్రీనాథ్ ఆద్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది.ఈసందర్భంగా బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కాగు నవీన్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కమీషన్లు దండుకోవడానికి సెంట్రల్ యూనివర్సిటీ భూములను అమ్మకానికి పెడుతున్నారు అని ఆరోపించారు.కేసిఆర్ కంటే ఎక్కువ నియంత్రుత్వ ధోరణిలో రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారు అని, తెలంగాణ రాష్ట్ర స్వప్నం సాకారం కావడంలో కీలక పాత్ర పోషించిన విద్యార్థి లోకాన్ని రేవంత్ రెడ్డి చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని, విద్యార్థులు చదువుకొనే భూములను అమ్ముకొని ప్రభుత్వాన్ని నడుపుతున్న రేవంత్ రెడ్డి సిగ్గు చేటు అని తెలిపారు.విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న రేవంత్ రెడ్డి సర్కారు విద్యార్థుల ఉసురు తాకి త్వరలో కూలిపోవడం ఖాయమని తెలిపారు.హైదరాబాద్ నడిబొడ్డున ఉన్న భూములపై కన్నేసిన కాంగ్రెస్ పార్టీ,పచ్చని చెట్లు ఎన్నో రకాల పక్షులు, జంతువులు, మూగజీవాలు పర్యావరణ,జీవ వైవిధ్యం కలగలిసిన సెంట్రల్ యూనివర్సిటీ భూములను రాత్రికి రాత్రే వందల జేసిబీలతో చదును చేయడం ద్వారా పర్యావరణాన్ని దెబ్బతీసి పర్యావరణ చట్టాలను ఉల్లంఘించి అడ్డుకునేందుకు వచ్చిన విద్యార్థులను విచక్షణా రహితంగా లాఠీచార్జి చేయడం సిగ్గు మాలిన చర్య అని ప్రభుత్వం వెంటనే స్పందించి తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని,విద్యార్థులపై లాఠీచార్జి కి పాల్పడిన పోలీసులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో బీజేవైఎం జిల్లా కాలేజీ అవుట్ రీచ్ కన్వీనర్ నూకల నవీన్,బీజేవైఎం రూరల్ మండలం అధ్యక్షుడు రాజు, జిల్లా, మండల నాయకులు పప్పు శెట్టి సంతోష్, నడిగడ్డ సందీప్,బొల్లు ప్రవీణ్,మచ్చ ఉదయ్,సెంట్రల్ యూనివర్సిటీ లో లాఠీచార్జి ని నిరసిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధంహైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో భూముల అమ్మకాన్ని నిరసిస్తూ ఆందోళన చేస్తున్న విద్యార్థులపై పోలీసులు విచక్షణా రహితంగా లాఠీచార్జి చేశారని దీనిని నిరసిస్తూ ఈరోజు తొర్రూరు పట్టణంలో బీజేవైఎం అర్బన్ అధ్యక్షుడు శీలం శ్రీనాథ్ ఆద్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది.ఈసందర్భంగా బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కాగు నవీన్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కమీషన్లు దండుకోవడానికి సెంట్రల్ యూనివర్సిటీ భూములను అమ్మకానికి పెడుతున్నారు అని ఆరోపించారు.కేసిఆర్ కంటే ఎక్కువ నియంత్రుత్వ ధోరణిలో రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారు అని, తెలంగాణ రాష్ట్ర స్వప్నం సాకారం కావడంలో కీలక పాత్ర పోషించిన విద్యార్థి లోకాన్ని రేవంత్ రెడ్డి చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని, విద్యార్థులు చదువుకొనే భూములను అమ్ముకొని ప్రభుత్వాన్ని నడుపుతున్న రేవంత్ రెడ్డి సిగ్గు చేటు అని తెలిపారు.విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న రేవంత్ రెడ్డి సర్కారు విద్యార్థుల ఉసురు తాకి త్వరలో కూలిపోవడం ఖాయమని తెలిపారు.హైదరాబాద్ నడిబొడ్డున ఉన్న భూములపై కన్నేసిన కాంగ్రెస్ పార్టీ,పచ్చని చెట్లు ఎన్నో రకాల పక్షులు, జంతువులు, మూగజీవాలు పర్యావరణ,జీవ వైవిధ్యం కలగలిసిన సెంట్రల్ యూనివర్సిటీ భూములను రాత్రికి రాత్రే వందల జేసిబీలతో చదును చేయడం ద్వారా పర్యావరణాన్ని దెబ్బతీసి పర్యావరణ చట్టాలను ఉల్లంఘించి అడ్డుకునేందుకు వచ్చిన విద్యార్థులను విచక్షణా రహితంగా లాఠీచార్జి చేయడం సిగ్గు మాలిన చర్య అని ప్రభుత్వం వెంటనే స్పందించి తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని,విద్యార్థులపై లాఠీచార్జి కి పాల్పడిన పోలీసులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో బీజేవైఎం జిల్లా కాలేజీ అవుట్ రీచ్ కన్వీనర్ నూకల నవీన్,బీజేవైఎం రూరల్ మండలం అధ్యక్షుడు రాజు, జిల్లా, మండల నాయకులు పప్పు శెట్టి సంతోష్, నడిగడ్డ సందీప్,బొల్లు ప్రవీణ్,మచ్చ ఉదయ్,. సెంట్రల్ యూనివర్సిటీ లో లాఠీచార్జి ని నిరసిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం.హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో భూముల అమ్మకాన్ని నిరసిస్తూ ఆందోళన చేస్తున్న విద్యార్థులపై పోలీసులు విచక్షణా రహితంగా లాఠీచార్జి చేశారని దీనిని నిరసిస్తూ ఈరోజు తొర్రూరు పట్టణంలో బీజేవైఎం అర్బన్ అధ్యక్షుడు శీలం శ్రీనాథ్ ఆద్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది.ఈసందర్భంగా బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కాగు నవీన్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



కమీషన్లు దండుకోవడానికి సెంట్రల్ యూనివర్సిటీ భూములను అమ్మకానికి పెడుతున్నారు అని ఆరోపించారు.కేసిఆర్ కంటే ఎక్కువ నియంత్రుత్వ ధోరణిలో రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారు అని, తెలంగాణ రాష్ట్ర స్వప్నం సాకారం కావడంలో కీలక పాత్ర పోషించిన విద్యార్థి లోకాన్ని రేవంత్ రెడ్డి చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని, విద్యార్థులు చదువుకొనే భూములను అమ్ముకొని ప్రభుత్వాన్ని నడుపుతున్న రేవంత్ రెడ్డి సిగ్గు చేటు అని తెలిపారు.విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న రేవంత్ రెడ్డి సర్కారు విద్యార్థుల ఉసురు తాకి త్వరలో కూలిపోవడం ఖాయమని తెలిపారు.హైదరాబాద్ నడిబొడ్డున ఉన్న భూములపై కన్నేసిన కాంగ్రెస్ పార్టీ,పచ్చని చెట్లు ఎన్నో రకాల పక్షులు, జంతువులు, మూగజీవాలు పర్యావరణ,జీవ వైవిధ్యం కలగలిసిన సెంట్రల్ యూనివర్సిటీ భూములను రాత్రికి రాత్రే వందల జేసిబీలతో చదును చేయడం ద్వారా పర్యావరణాన్ని దెబ్బతీసి పర్యావరణ చట్టాలను ఉల్లంఘించి అడ్డుకునేందుకు వచ్చిన విద్యార్థులను విచక్షణా రహితంగా లాఠీచార్జి చేయడం సిగ్గు మాలిన చర్య అని ప్రభుత్వం వెంటనే స్పందించి తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని,విద్యార్థులపై లాఠీచార్జి కి పాల్పడిన పోలీసులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో బీజేవైఎం జిల్లా కాలేజీ అవుట్ రీచ్ కన్వీనర్ నూకల నవీన్,బీజేవైఎం రూరల్ మండలం అధ్యక్షుడు రాజు, జిల్లా, మండల నాయకులు పప్పు శెట్టి సంతోష్, నడిగడ్డ సందీప్, బొల్లు ప్రవీణ్ మచ్చ ఉదయ్ రేవంత్ శ్రీకాంత్ బన్నీ కరుణాకర్ శివ తదితరులు పాల్గొన్నారు.

## బోర్ల క్రింద ఆయిల్ పామ్, పలు రకాల ఉద్యాన పంటలు సాగు చేయాలి



జిల్లా ఉద్యాన , పట్టు పరిశ్రమ శాఖ అధికారి జీనుగు మరియన్న మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్.03, (నిజం న్యూస్).

బోర్ల క్రింద ఆయిల్ పామ్, పండ్ల తోటలు, కూరగాయలు, పూలు, మల్బరీ, పలు రకాల ఉద్యాన పంటలు సాగు చేయాలని జిల్లా ఉద్యాన ,పట్టు పరిశ్రమ శాఖ అధికారి జీనుగు మరియన్న అన్నారు.గురువారం మరిపెడ మండలం లోని చౌలా తండా , తల్లూకల్ తదితర గ్రామాలలో సాగులో వున్న ఆయిల్ పామ్,మామిడి, జామ, నిమ్మ, పనస, సపోట, కూరగాయలు, పూలు తదితర ఉద్యాన పంటల సాగు ను పరిశీలించి పలు మేలైన యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించారు.

ఈ సందర్బంగా అధికారి రైతులతో మార్కెట్ డిమాండ్ ఉన్న ఆయిల్ పామ్, ఉద్యాన, మల్బరీ, కూరగాయలు, పూలు తదితర పంటలు సాగు చేయాలని అన్నారు. అట్టి వివరాలను తెలిపే కరపత్రంను విడుదల చేశారు. వరి నుండి మార్కెట్ డిమాండ్ పంటలు వేయాలని ఒక టన్ను ఆయిల్ పామ్ గెలల ధర ఇరవై ఒక్క వేలు (21000/- )గా ఉందన్నారు.వేసవి లో షేడ్ నెట్ల ల లో కూరగాయల సాగు, పూల సాగు వలన ఆదాయం పొందవచ్చని, సేంద్రియ పద్ధతులు పాటించాలని అన్నారు. మామిడి, జామ లో ఫ్రూట్ బాగింగ్, ఆయిల్ పామ్ తోటలో నల్ల కొమ్ము పురుగు నివారణ, వేసవి లో పంట ల సాగు లో పలు మెళకువలను పాటించాలని అన్నారు. ఈ సందర్శన లో రైతులు నరహరి, నగేష్, బాలజీ, ఆయిల్ ఫెడ్ అధికారి అఖిల్, బిందు సేద్య అధికారి ఎల్లయ్యా తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వేసవి శిక్షణ శిబిరాల నిర్వహణ కోసం కోచ్ ల నుండి ధరకాస్తుల స్వీకరణ

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) ఏప్రిల్ 3: భూపాలపల్లి కేంద్రంలో వైస్ చైర్మన్ అండ్ మానేజింగ్ డైరెక్టర్, సాట్ జి మరియు జిల్లా కలెక్టర్ అనుమతితో జిల్లా యువజన మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం వేసవిలో నిర్వహించనున్న ఉచిత వేసవి శిక్షణ శిబిరాల నిర్వహణకు కోచ్ ల నుండి దరఖాస్తును ఆహ్వానిస్తున్నట్లు జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి సి.హెచ్ రఘు ప్రెస్ నోట్ వార్తలో తెలిపారు. జిల్లావ్యాప్తముగా (10) కేంద్రాలలో 2025 మే 1 నుండి 2025 మే 31వరకు వివిధ క్రీడా అంశాలలో ఈ శిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఉత్సాహక కోచ్ లు తమ పూర్తి వివరములతో 9 ఏప్రిల్ 2025 సాయంత్రము 4 గంటల లోపు జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి కార్యాలయము , జయశంకర్ భూపాలపల్లి కార్యాలయము రూమ్ న. ఎఫ్-25/ఏ, ఐడిఓసి, భూపాలపల్లి నందు ధరఖాస్తులు సమర్పించవలెను. 14 సంవత్సరముల లోపు వయసు కలిగిన బాలబాలికలు ఈ శిక్షణ శిబిరములో పాల్గొనుటకు అర్హులు. అందుకు గాను ఫిసికల్ డైరెక్టర్లు( ఎస్ఏ ఫిజికల్ ఎడ్యుకేషన్), వ్యాయమ విద్య ఉపాధ్యాయులు (పీఈటి లు), సీనియర్ క్రీడా కారులు మరియు జాతీయ స్తాయి క్రీడాకారులు, ఈ శిక్షణ శిబిరాలు నిర్వహించవచ్చును. ఇందుకు గాను ప్రతి కోచ్ కి రూపాయలు 4,000/- గౌరవ వేతనంగా ఇవ్వబడును. ఇతర వివరాలకు సెల్ నంబర్ 9618011096, 8125113132 లను సంప్రదించగలరు. (సి హెచ్ రఘు) జిల్లా యువజన మరియు క్రీడల అధికారి తెలిపారు.

## వసతి గృహాలలో మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని అందించాలి



**- మండల ప్రత్యేక అధికారి, జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు.మరియన్న**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్03, (నిజం న్యూస్).జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశాల ప్రకారం గురువారం నెల్లికుదురు మండలంలో వున్న వసతి గృహాలను మండల ప్రత్యేక అధికారి %ఒ% జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న పరిశీలించారు. ఈ సందర్బంగా అధికారులతో మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని,తాజా కూరగాయలు, వేడి వేడి ఆహార పదార్థాలు ఇవ్వాలని అన్నారు. వసతి గృహాలలో పెరటి తోటల కూరగాయల పెంపకం (కిచెన్ గార్డెనింగ్) చేపట్టాలని అన్నారు. ఈ సందర్శన లో స్థానిక తహసీల్దార్ కె.రాజు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి బాలరాజు, సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సాగునీటిపై ప్రతిపక్షాల విమర్శలు అవాస్తవం

**- తొర్రూరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంచు సంతోష్**

తొర్రూరు ఏప్రిల్ 03 (నిజం చెప్పుతాం)సాగునీటిపై ప్రతిపక్షాల విమర్శలు అవాస్తవమని కాంగ్రెస్ పార్టీ తొర్రూరు మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ అన్నారు.గురువారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ.... వేసవిలో పంటలు ఎండిపోకుండా సాగునీరు అందించేందుకు స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కృషి చేస్తుందని తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో పంటలు ఎండిపోకుండా ప్రభుత్వం నీరు విడుదల చేస్తుందని తెలిపారు. ఎమ్మెల్యేను బద్నాం చేసేందుకు బీఆర్ఎస్, బిజెపి నాయకులు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. మండలంలోనికస్నా తండాలో




నీరు అందక పొలాలు ఎండిపోయాయని బిజెపి నాయకులు అవాస్తవాలు ప్రచారం చేశారని, మండలంలో పంటలు ఎండిపోకుండా ఎమ్మెల్యే ఎస్సారెస్పీ కాలువల ద్వారా నీరు అందించారని గుర్తు చేశారు. ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతుంటే ఓర్వలేని ప్రతిపక్ష నాయకులు బురద జల్లుతున్నారని దుయ్యబట్టారు. ఇప్పటికైనా పాలకుర్తి ఎమ్మెల్యే పై దుష్ప్రచారాలు మానుకోకపోతే నియోజకవర్గ ప్రజలు తగిన బుద్ధి చెప్పడం ఖాయమన్నారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ తొర్రూరు పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, వివిధ గ్రామాల అధ్యక్షులు మోకాటి వెంకన్న, వెన్నెం సోమిరెడ్డి, ఎర్ర వెంకటరెడ్డి,యూత్ పట్టణ అధ్యక్షుడు మహేష్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు ఎర్ర మల్లారెడ్డి, వెంకన్న యాదవ్, ఎనగందుల శ్రీనివాస్, రమేష్, బానోత్ నరసింహ నాయక్, మురళి నాయక్, మధుసూదన్, భగ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా ఇసుక దందా...

**- నిఘా నీడనే మాకు కొండంత అండ ...**
**- వాగులోని ఇసుక తోడు తోడేస్తున్న తోడేళ్లు**
**- అనుమతి లేకుండా ఇసుక రవాణా ..**
**- పట్టించుకోని జిల్లా యంత్రాంగం..**

బయ్యారం:ఏప్రిల్. 03.(నిజం చెపుతాం)మండలంలో ఇసుక అక్రమార్కులు నిఘా నీడలోనే అందరు చూస్తుండగానే,వాగులోని వంకలలోని ఇసుకను రాత్రి సమయంలో తోడేస్తూ ఉన్నారు. ఇసుక అక్రమార్కులకు అధికారులు అండగా కొమ్ముకాయడంతో రాత్రి అయితే చాలు ఇసుక ఎక్కడుందో అక్కడ ఇసుక ట్రాక్టర్ లో అక్రమార్కులు అక్కడ వాలుతూ .. తోడేళ్ల ఇసుక తోడేస్తున్నారు. వివరాల్లోనికి వెళితే కొరివి, బయ్యారం మండలం సరిహద్దు గ్రామాలు అడ్డుగా ఉన్న పాకాల వాగులో గత కొన్ని రోజులుగా ఇసుక అక్రమార్కులు యదేచ్ఛగా ఇసుకను ట్రాక్టర్లకు నింపి డంపులుగా చేస్తూ, ఇండ్ల నిర్మాణ దారులకు, సిమెంట్ బ్రిక్ లకు రవాణా చేస్తూ సొమ్ము. చేసుకుంటున్నారు.కొరవి మండలం బంగారు గూడెం ,చౌటు తండా , బయ్యారానికి చెందిన కొంతమంది బడా నేతలు,కొంతమంది పత్రికా విలేకరుల ముసుగులో ఇసుక రవాణాకు ఆజ్యం పోస్తూ ఇదేచ్ఛగా తమ కార్యకలాపాలను నిర్వహిస్తూ ఉన్నారనే ఆరోపణలు ఉన్నాయి .ఇదంతా అధికారులకు తెలిసి






నడుస్తుందా..లేక తెలియక నడుపుతున్నారా.. అనే అనుమానాలు మండలంలో చర్చ అనే అంశంగా మారింది. పాకాల ,పాలవాగులలో ఇసుక ను యదేచ్ఛగా తరలిస్తున్నారు. దీనిపై అధికారులు తమ పరిధి కాదంటే, కాదంటూ.. రెవిన్యూ మీద, పోలీసులు, పోలీసుల మీద రెవెన్యూ, ఒకరిపై ఒకరు తమ పరిధిని కాదంటూ నిద్ర మత్తులో ఉంటూ, నిఘా నీడ ఉండటంతో ఇసుక అక్రమార్కులకు మూడు పువ్వులు ఆరుకాయలుగా తమ ఇసుక అక్రమ వ్యాపారం జోరుగా కొనసాగిస్తున్నారు.దీనితో జిల్లా యంత్రాంగం పట్టించుకోక పోవడంతో ఇసుక అక్రమ రవాణా వారికి అడ్డు అదుపు లెకుండా పోయిందనే విమర్శలు ఉన్నాయి.ఇసుక అక్రమార్కులు గతంలో పార్టీ లో నాయకుల ముసుగులో దాడులు నిర్వహించారు.ఇసుక అక్రమార్కులు ఎంతటికైనా తెగిస్తారనే ఆరోపణలు ఉన్నాయి.అధికారుల ఉదాసీనత అక్రమార్కులకు వరంగా మారింది.దీనిపై బయ్యారం తహసిల్దార్ బి విజయ వివరణ కోరగా పాకాల వాగు తమ హద్దులోకి రాదని కొరివి మండలనికి చెందినది గా, అక్కడ అధికారులు చూసుకోవాలని తెలిపారు.దీనిపై ఎస్సై తిరుపతిని వివరణ త్వరగా పాకాల వాగులో కొరివి బయ్యారం సరిహద్దు చెందినదిగా ఇది రెండు మండలాల రెవెన్యూ పరిధిలోకి వస్తుంది అది వారే చూసుకోవాలని తెలిపారు.

# భూపాలపల్లి లో యువజన కాంగ్రెస్ జిల్లా కార్యవర్గ సమావేశం

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) ఏప్రిల్ 3: భూపాలపల్లి జిల్లా కేంద్రంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్ ఆధ్వర్యంలో జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జిల్లా ఇన్చార్జి అలువాల కార్తిక్ హాజరై మాట్లాడుతూ రాబోయే రోజులలో ప్రజాపాలన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నటువంటి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలకు అన్ని పథకాలు వచ్చే విధంగా ప్రతి ఒక్క యువజన కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని, అదేవిధంగా రాజీవ్ వికాసం పథకాన్ని ప్రతి నిరుద్యోగ యువత దరఖాస్తు చేసుకునే విధంగా ప్రతి మండలాలలో విస్తృత ప్రచారం చేయాలని ఎస్ సి యు భూములపై ప్రతిపక్షాలు చేస్తున్న అసత్యపు ఆరోపణలు తిప్పుకొట్టాలని విభజన



కాంగ్రెస్ నాయకులకు పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు రజినీకాంత్, చరణ్, సాయి తేజ, రంజిత్, జస్వంత్, ప్రసాద్, వెంకటేష్, కుమార్, క్రాంతి, అశోక్, రఘు వర్మ, సురేష్, అఖిల్ ప్రేమ్ వెంకటేష్ పవన్ రాజు కార్తీక్ మధుకర్ మహేందర్ తిలక్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# దేశంలోనే సన్నబియ్యం పథకం చారిత్రాత్మకం







**- పేదలు సన్న బియ్యం పథకం సద్వినియోగం చేసుకోవాలి**
**- త్వరలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అందిస్తాం.**
**- ఆహార భద్రత చట్టం తెచ్చిన ఘనత మా ప్రభుత్వందే.**
**- ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నాం.**
**- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ - శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క**

ఏటూరునాగారం (నిజం చెపుతాం) ఏప్రిల్ 3:ప్రతి నిరుపేద కుటుంబానికి సన్నబియ్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్రంలో ఏర్పడ్డ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొకటిగా అమలు చేస్తున్నామని, రానున్న రోజులలో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేసి తీరుతామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ – శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క అన్నారు. పేదలకు కడుపునిండా తిండి పెట్టాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని, 2013 సంవత్సరంలో ఆహార భద్రత చట్టం తెచ్చిన ఘనత మా ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. గురువారం, ములుగు జిల్లాలోనిఏటూరు నాగారం, మంగపేట. కన్నాయి గూడెం మండలంలలో జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్., జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్,లతో కలిసి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాలలో మంత్రి సీతక్క మాట్లాడుతూ అన్నమో రామచంద్ర అనే కాలం పోయిందని, ధనవంతుడు ఎలాంటి అన్నం తింటున్నాడో పేదవాడు సైతం అదే అన్నం తినాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిందని అన్నారు. ఆహార భద్రత చట్టం తెచ్చి ప్రతి ఒక్కరికి బియ్యం పంపిణీ చేయాలన్న తరహాలోనే ప్రతి వ్యక్తికి పని కల్పించాలని ఉద్దేశంతో పని కోసం హక్కు చట్టం తెచ్చిందని వివరించారు. బ్రిటిష్ వారు మన దేశాన్ని విడిచి వెళుతున్న సమయంలో దేశవ్యాప్తంగా మూడు కోట్ల ఎకరాల్లోనే వరి పంట పండిందని, ఆ సమయంలో తిండి దొరకక గడక, గంజి తాగి జీవించేవారమని అన్నారు. నెహ్రు, ఇందిరా గాంధీ కాలంలో దేశంలో వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయాలన్న ఉద్దేశంతో అనేక ప్రాజెక్టులను ఏర్పాటు చేశారని, వారు ఏర్పాటు చేసిన ప్రాజెక్టుల నీటితోనే రాష్ట్రంలోని రైతులు రికార్డు స్థాయిలో వరి పంట పండిస్తున్నారని అన్నారు. నెహ్రూ, ఇందిరా గాంధీ కాలంలో గరిబి హటావో అనే నినాదంతో ప్రతి పేదవాడికి గూడు, గుడ్డతో పాటు బియ్యాన్ని అందించే కార్యక్రమాన్ని చేపట్టారని, వారిని ఆదర్శంగా తీసుకొని నేటి ప్రజా ప్రభుత్వం పాలను కొనసాగిస్తుందని అన్నారు. గతంలో ఇతర దేశాల నుండి మన దేశానికి బియ్యం దిగుమతి చేసుకునే వారమని, నేడు రికార్డు స్థాయిలో పంట పండడం వలన మనమే ఇతర దేశాలకు బియ్యం పంపిణీ చేస్తున్నామని వివరించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సన్న వడ్లు పండించిన రైతులకు 500 రూపాయల బోనస్ అందించడం జరిగిందని, జిల్లాలో ఒక్క రైతుకు కూడా బోనస్ డబ్బులు బాకీ లేమని అన్నారు. గత పాలకులు లక్షల కోట్ల రూపాయల అప్పులు చేయడంతో ఆర్థిక ఇబ్బందులతో ఉన్నప్పటికీ ఒకవైపు అప్పులకు వడ్డీలు కడుతూనే మరోవైపు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని తెలిపారు. ఇప్పటికే మహిళా గ్రూపులకు ఇచ్చిన హామీ మేరకు వడ్డీ రూపాయలను బ్యాంకులలో జమ చేశామని వివరించారు. ఉచిత సన్న బియ్యం పంపిణి కోసం ప్రభుత్వం కిలోకు రూ.40 వరకు ఖర్చు చేసింది. ధనవంతులు తినే సన్న బియ్యం ఇక పై పేదలు కూడా తినే రోజులు వచ్చాయని అన్నారు.దేశ చరిత్రలోనే సన్న బియ్యం పంపిణీ పథకం చారిత్రాత్మక మని, ముఖ్యమంత్రి పేదల కోసం మహత్తరమైన పథకానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. రాష్ట్రంలో దారిద్ర రేఖకు దిగువన ఉన్న ప్రతి ఒక్కరికి ఉచితంగా తినదగిన బియ్యం సరఫరా చేస్తామని, ఈ పథకం పేదల గుండెల్లో నిలిచే పథకమని మంత్రి పేర్కొన్నారు.ఈ పథకాన్ని పేద ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తుందని మంత్రి వెల్లడించారు.సన్న బియ్యాన్ని పక్కదోవ పట్టించేందుకు డీలర్లు ఎవరైనా ప్రయత్నిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం తప్పదని మంత్రి సీతక్క హెచ్చరించారు. మహిళలను అన్ని రంగాల్లో ఆర్థికంగా రాణించడం కోసం బస్సు లు కొనుగోలు చేసి ఆర్టీసీ వారికి అద్దెకివ్వడం జరిగిందన్నారు. దీంతో మహిళలు ఆర్థికంగా ఆదాయాన్ని పొందడం జరుగుతుందని తెలిపారు.ప్రతి ఒక్కరికి సన్న బియ్యం పంపిణీ.లెక్టర్ దివాకర్ టి.ఎస్. తెల్ల రేషన్ కార్డు కలిగిన పేద ప్రజలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేయడమే కాకుండా గురుకుల పాఠశాలలో, ప్రభుత్వ పాఠశాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకానికి సైతం సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. అన్నారు.సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలలో పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ గతంలో దొడ్డు బియ్యం పంపిణీ చేయడం వలన ప్రజలు తిండి తినలేకపోయారని, నేడు రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడం అర్షించదగ్గ విషయమని అన్నారు.ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న సన్న బియ్యాన్ని ప్రతి ఒక్కరు వాడకం చేసుకోవాలని, వాటిని అమ్ముకోకుండా చూసుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ధనవంతుడు ఎలాంటి ఆహారం తీసుకుంటున్నారో అలాంటి ఆహారమే పేద ప్రజలకు అందించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నదని, ప్రభుత్వం అందిస్తున్న బియ్యంతో ఆహారం తీసుకొని ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ రవీందర్. తాసిల్దార్ జగదీశ్వర్ ఎంపీడీవో రాజ్యలక్ష్మి. సీఐ అనుముల శ్రీనివాస్. ఎస్ఐ తాజుద్దీన్ గ్రామ పంచాయతీ కార్యదర్శులు రేషన్ డీలర్లు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మానుకోట మున్సిపాలిటీ కమిషనర్ పై ఏసీబీ దాడులు నిర్వహించాలి



**- మానుకోట మున్సిపాలిటీ కమిషనర్ పై ఏసీబీ దాడులు నిర్వహించాలిఅవినీతిపరుడైన మున్సిపాలిటీ కమిషనర్ నుండి మానుకోట భూములను కాపాడాలి .**
**- జిల్లా లోకల్ బాడీ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోపో ను కోరిన బోడ రమేష్ నాయక్**
**- లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు**
**మహబూబాబాద్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 3,( నిజం న్యూస్).మహబూబాబాద్ జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో లోకల్ బాడీ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోపో ను బుధవారం కలిసి మహబూబాబాద్ మున్సిపాలిటీలో జరుగుతున్న అవినీతి అక్రమాల గురించి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్ నాయక్ మాట్లాడుతూ మహబూబాబాద్ మున్సిపాలిటీ కమిషనర్ తన పదవీకాలం దగ్గర పడుతూ ఉండడంతో దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలి అనే చందంగా వ్యవహరించి తన పదవి కాలంలోనే కావాల్సినంత దోచుకుందాం అన్నట్టుగావ్యవహరిస్తున్నాడు. మున్సిపాలిటీ పరిధిలో ఉన్న భూములకు ఎటువంటి లేఅవుట్లు లేకుండా ఎవరైతే తనకు లక్షలలో డబ్బుల మూట ఇస్తారో వారికి ఇంటి నిర్మాణం అనుమతులు దక్కుతున్నాయి. అమాయకులైన నిరుపేద ప్రజలకు మాత్రం మునిసిపాలిటీ చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగినా కూడా వారికి న్యాయం జరగడం లేదు. సర్వే నెంబర్ తో సంబంధం లేకుండా కూడా గృహ నిర్మాణ అనుమతులు ఇస్తున్న ఏకైక ఉద్యోగి మానుకోట మున్సిపాలిటీ కమిషనర్ మాత్రమే. తనకు డబ్బు వచ్చిందంటే పర్మిషన్ వచ్చినట్టే అన్నట్లుగా వ్యవహరిస్తున్నాడు. తనకు లక్షలల్లో డబ్బులు ఇస్తే ఏ సర్వే నెంబర్ తో సంబంధం లేకుండా నాలా కన్వర్షన్ చేసే బాధ్యత మున్సిపాలిటీ కమిషనర్ బాధ్యత తీసుకుంటున్నాడు. మానుకోట మున్సిపాలిటీ పరిధిలో వీరారం తండాకు చెందిన భూక్య లాల్ సింగ్ కు చెందిన వారసత్వ భూములలో సర్వేనెంబర్ 275లో హైకోర్టు ద్వారా చేపించిన జిల్లా ఏడి సర్వేయర్ తో సర్వే చేపించిన రిపోర్టు ఉండి కూడా ఆ రిపోర్టుతో సంబంధం లేకుండా తనకు ఎవరైతే డబ్బులిస్తున్నారో వారికి గృహ నిర్మాణ అనుమతులు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ విషయంపై గతంలో కూడా చాలాసార్లు మున్సిపాలిటీ కమిషనర్ ను కలిసి మీరు ఇచ్చిన అనుమతులు సరైనవి కాదు. వాటిని రద్దు చేయండి అని దరఖాస్తు రూపంలో తెలియజేసిన కూడా పట్టించుకోవడం లేదు. ఈ విధంగా వ్యవహరించి మహబూబాబాద్ లో ఉన్నటువంటి భూ కబ్జాదారులకు సహకరిస్తూ మున్సిపాలిటీ కమిషనర్ సొమ్ము చేసుకుంటున్నాడు. ఒక వైపు భూకబ్జాదారులపై ఎస్సీ ఎస్టి అట్రాసిటీ కేసులు నమోదు అవుతున్న కూడా అవేవీ తనకు పట్టదు అంటూ ఈ మున్సిపాలిటీ కమిషనర్ వ్యవహరిస్తున్నాడు. తనకు ఉన్న కాలపరిమితిలోనే మానుకోటలో ఉన్న భూములను భూ కబ్జా దారులకు అమ్ముకునే పరిస్థితి వస్తుంది. కాబట్టి తక్షణమే జిల్లా లోకల్ బాడీ కలెక్టర్ స్పందించి మునిసిపాలిటీ కమిషనర్ పై విచారణ జరిపి అతను చేసిన అవినీతి అక్రమాలపై ఏసీబీ దాడులు నిర్వహించాలని అక్రమంగా వారికి వచ్చిన గృహ నిర్మాణ అనుమతులను వెంటనే రద్దు చేసి అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను ఇస్మాయిల్ చేసే విధంగా ఆదేశాలు జారీ చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి మానుకోట జిల్లా కమిటీ తరపున జిల్లా లోకల్ పార్టీ కలెక్టర్ ను కోరారు. దీనిపై లోపల బాడీ కలెక్టర్ సానుకూలంగా స్పందించి వెంటనే విచారణ చేపడతారని హామీ ఇచ్చారు. లేనియెడల రాబోయే రోజులలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాధితుడు భూక్య లాల్ సింగ్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు భూక్య బాలాజీ నాయక్, కేసముద్రం మండల అధ్యక్షులు బాలు నాయక్, మాజీ వార్డ్ కౌన్సిలర్ భూక్య శ్రీను నాయక్, జిల్లా నాయకులు భూక్య రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే నెల 27న జరిగే బిఆర్ఎస్ బహిరంగ సభకు పదివేల మందిని తరలిస్తాం

**- మహబూబాబాద్ నియోజకవర్గం నుండి పదివేల మందిని మహాసభకు తరలిస్తాం.**
**- నియోజకవర్గంలోని ప్రతి మండలం నుండి 2000 మందిని, మహబూబాబాద్ పట్టణం నుండి 2000 మందిని మహాసభకు తరలిస్తాం.**
**- సభాస్థలికి చేరుకోవడానికి రూట్ మ్యాప్ ను తయారు చేస్తాం.**
**- ఆర్టీసీ నుండి 30 బస్సులు, ప్రైవేట్ స్కూళ్ల నుండి స్కూల్ బస్సులు, ఇతర వాహనాలను సమకూరుస్తాం.**
**- కార్యకర్తలకు అన్ని వసతులు కల్పిస్తాం.**
**- వచ్చేనెల 27వ తేదీన తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతి గ్రామంలో జెండాలు ఎగరవే యాలి.**
**- కార్యకర్తల సమావేశంలో ముఖ్య నాయకుల పాత తగాదాలకు సంబంధించిన విసుర్లువినిపించడం గమనార్హం.**
**మానుకోట మాజీ ఎమ్మెల్యే, బానోతు శంకర్ నాయక్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్03,( నిజం న్యూస్)మహబూబాబాద్ పట్టణంలోని బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా కార్యాల యంలో గురువారం మానుకోట నియోజకవర్గం కార్యకర్తల సమావేశం మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ అధ్యక్షతన జరిగింది. వచ్చే నెల ల 27వ తేదీన 25 వసంతాల పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మహబూబాబాద్ నియోజకవర్గంలో నుండి బిఆర్ఎస్ కార్యకర్తలను, ప్రజలను వరంగల్లో జరిగే బి.ఆర్.ఎస్ మహా సభకు తరలిస్తామని మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే శంకర నాయ క్ అన్నారు. ప్రతి మండలం నుండి 2000 మందిని, మహబూబాబాద్ పట్టణం నుండి 2000 వివిధ వాహనాలలో మహాసభకు తరలిస్తామని శంకర్ నాయక్ అన్నారు. ఆర్టీసీ నుండి 30 బస్సులను బుక్ చేశామని, మిగతా ప్రైవేట్ వాహనాలను కూడా అద్దెకు తీసుకోవాలని, అందుకు కావలసిన నిధులు రాష్ట్ర పార్టీ నుండి వచ్చాయని, కార్యకర్తల సమావేశంలో శంకర్ నాయక్ తెలిపారు. ప్రతి మండలానికి ఎన్ని వాహనాలు కేటాయించాలి, పార్టీ నుండి ఎవరిని బాధ్యులుగా పెట్టాలి మండలానికి, ప్రజలను, కార్యకర్తలను వాహనాలలో తరలించడం ఒక ఎత్తు అయితే, బహిరంగ సభ అయిపోగానే మళ్లీ వారిని జాగ్రత్తగా తీసుకురావలసిన బాధ్యత మండలంలో పార్టీ నియమించిన నాయకులదే బాధ్యత అని శంకర్ నాయక్ అన్నారు. మా జీమ్ మినిస్టర్ సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వంపై,



రేవంత్ రెడ్డి పై నిప్పులు చెరిగారు. ఎమ్మెల్సీ రవీందర్రావు మాట్లాడుతూ, వచ్చేనెల 27వ తారీఖున బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా వరంగల్ లో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని, మన నియోజకవర్గము నుండి పదివేల మందిని ఇక్కడి నుండి బహిరంగ సభకు తరలించాలని అంటూ, ఈ సమావేశంలో ఎవరి ఆధిపత్యం లేదని అందరూ సమానమేనని అన్నారు. బి ఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోతు కవిత మాట్లాడుతూ, వరంగల్ లో జరిగే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని ప్రతి మండలము నుండి రెండువేల మందిని సమకూర్చాలని అన్నారు. ఈ సమావేశంలో బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోతు కవిత, మాజీ మినిస్టర్, సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీ రవీందర్రావు, బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీజేవైఎం ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) ఏప్రిల్ 3: జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో గురువారం బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సయ్యద్ గాలిఫ్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా గాలిఫ్ మాట్లాడుతూ హైదరాబాదులో సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల పై పోలీసులతో లాటి చార్జ్ చేయించడం సిగ్గుచేటు అని, యువత తలుచుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతుందని సెంట్రల్ యూనివర్సిటీ భూములను ఒక గుంట భూమి అమ్మిన కూడా విద్యార్థుల సత్తా ఏమిటో చూపిస్తామని, నియోజకవర్గంలో ఎమ్మెల్యేలు తిరగలేరని ఇప్పటికైనా విద్యార్థులకు క్షమాపణ చెప్పి వన్యప్రాణులకు అవసరమైన సెంట్రల్ యూనివర్సిటీ భూములను అమ్మే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం వెనుకకు తీసుకోవాలని సయ్యద్ గాలిఫ్ అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కళాశాలల కన్వీనర్ మంద మహేష్, వంశి, సాధు దేవేందర్, రమేషు, కిరణ్, వాకిటి రాజు, శ్రీను, రఘు, గుర్రపు నాగరాజు జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ రాకేష్ రెడ్డి, మాచవేని రవీందర్ ,కంబాల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీలకు 'కౌడా' నిధులు లి విడుదల చేయాలి- ఎమ్మెల్యే నానాజీకి వినతి...



కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో ( రామరాజు) ఏప్రియల్ 3:- కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పరిధిలో ఉన్న గ్రామ పంచాయతీల కు ఇంటి ప్లానుల మంజూరులో పంచాయతీలకు ఇవ్వాల్సిన నిధులను విడుదల చేయడానికి కృషి చేయాలని కాకినాడ గ్రామీణ శాసనసభ్యులు పంతం నానాజీకి రమణయ్యపేట మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్ వినతి పత్రాన్ని అందజేశారు .స్థానిక గుడారి గుంట ఎమ్మెల్యే కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. గతంలో గ్రామపంచాయతీలే ఇంటి ప్లాను ను మంజూరు చేసి లబ్ధిదారుల నుండి నేరుగా తగిన రుసు0లను వసూలు చేసేవని అన్నారు. లేఅవుట్లు, అపార్ట్మెంట్లు ప్లాన్లను డిటిపిసి మంజూరు చేసే సమయంలో కూడా పంచాయతీలకు అన్ని రకాల రుసు%శీ%లు వసూలు అయ్యేవని దీంతో గ్రామాలలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు జరుగుతుండేవని అన్నారు. తదనంతరం ఏర్పడిన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ మంజూరు చేస్తున్న ఇంటి ప్లాన్లలో 300 చదరపు మీటర్ల లోపు ఉన్న వాటికి లబ్ధిదారుడు ఆయా రేషియోలలో అటు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీకి ఇటు గ్రామపంచాయతీకి రుసు0లు చెల్లిస్తున్నారని అన్నారు .300 చదరపు మీటర్లు దాటిన వాటి ప్లాన్ల మంజూరులో రుసు0 ల మొత్తం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ వసూలు చేస్తుందని అన్నారు. దీంట్లో గ్రామ పంచాయతీకి ఇవ్వాల్సిన రేషియోను విడుదల చేయడం లేదని అన్నారు. అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ గ్రామపంచాయతీలలో ఒక్క రూపాయి కూడా అభివృద్ధి కి కేటాయించకుండా ఎక్కడెక్కడో ఖర్చు చేస్తుందని అన్నారు. గ్రామాలలో నిధులు లేక పంచాయతీలు కనీస వసతులు కల్పించలేని దుస్థితి నెలకొందని వినతి పత్రంలో అడబాల పేర్కొన్నారు .ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి నిధుల విడుదలకు కృషి చేస్తానని ఎమ్మెల్యే నానాజీ హామీని ఇచ్చారు.

# పంచలోహ విగ్రహాలను బహూకరించిన కాకర్ల దంపతులు





కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు)ఏప్రిల్ 4:రామారావు పేట శ్రీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి ఆలయంలో ఉన్న శ్రీ సీతా రామాలయానికి కాకర్ల శివశంకర రావు, విజయకుమారి దంపతులు శ్రీ సీతా రామ లక్మణ సమేత ఆంజనేయ స్వామి వార్ల ఉత్సవ విగ్రహాలను బహుకరించారు ఈ విగ్రహాలకు రెండు రోజుల పాటు శాస్త్రోతంగా సంప్రోక్షణ చేసి ఆలయం లో ఉంచుతామని ఆలయ ప్రధాన అర్చకులు మోగంటి నాగ బోగేశ్వర శర్మ, రాంబాబు శర్మ, సదాశివ చార్యులు, రాయప్రోలు శ్రీనివాస్ శర్మ, తదితరు వేద పండితులు విగ్రహాలకు సంప్రోక్షణ నిర్వహించి విగ్రహాలను అందించిన దంపతులకు వేద ఆశీర్వచనం అందించారు ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి బాదం శ్రీనివాస రాఘవేంద్రరావు దగ్గరుండి పర్యవేక్షణ చేశారు.

# కాకినాడ రూరల్ మండలం సర్పవరంలోని శ్రీ భావనారాయణ స్వామి దేవస్థానాన్ని సందర్శించిన

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో( రామరాజు) ఏప్రిల్ 3 :-కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీతో కలిసి దర్శించుకున్నారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ అర్చకులు జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే మలకు తీర్ద ప్రసాదాలు అందజేశారు. భావనారాయణ స్వామి దేవస్థానం యొక్క చరిత్ర, విశిష్టతను ఈ సందర్భంగా పండితులు జిల్లా కలెక్టర్ కు వివరించారు. అనంతరం సర్పవరం ఏపీఐఐసీ భూములు అనుకుని ఉన్న దేవస్థానం భూములను ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే.. రెవెన్యూ, సర్వే అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట కాకినాడ ఆర్డీవో ఎస్.మల్లి బాబు, కాకినాడ రూరల్ మండలం తహసిల్దార్ ఎస్ఎల్ఎన్ కూమారి, భావనారాయణ స్వామి దేవస్థానం ఈవో ఎం. లక్ష్మీనారాయణ, ఇతర అధికారులు తదితరులు



పాల్గొన్నారు

# ఘనంగా శ్రీ సీతారాముల వారి విగ్రహ ప్రతిష్ట

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం), చల్లా శ్రీనివాస్ జిల్లా బ్యూరో...ఏప్రిల్ 3 నిజం చెపుతాం న్యూస్...శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల వారి నూతన విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమం రామచంద్రపురం మండలం ఆదివారపుపేటలో అత్యంత ఘనంగా, కన్నుల పండుగలా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి, సీనియర్ నేత వాసంశెట్టి సత్యం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అలాగే శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామివారి 35వ వార్షికోత్సవ వేడుకలను సత్యం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సత్యం విశేష పూజలు, హోమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రామచంద్రపురం నియోజవర్గంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో తులతూగాలని కోరుకున్నారు. అనంతరం జరిగిన అన్న సంతర్పణ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ప్రసాదం పంపిణీ చేశారు. భక్తుల కోసం ఆలయ అభివృద్ధి కమిటీ, గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో స్వామివారి నగర సంకీర్తన, కోలాటం, భజన



కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. శ్రీ సీతారాముల వారి నూతన విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమం అంగరంగ వైభవంగా, కన్నుల పండుగగా జరగడం పట్ల గ్రామ ప్రజలు, భక్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ధాన్యం విషయంలోనూ, పచ్చి మిర్చి రైతులను ఆదుకోవటంలోనూ అధికారుల వైఫల్యం బాధాకరం తాండ్ర సాంబశివరావు

బాపట్ల (నిజం చెపుతాం)ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో ధాన్యం కొనుగోలు సమయానుకూలంగా జరుగుతున్నప్పటికీ బాపట్ల ప్రాంతంలో మాత్రం అధికారుల వైఫల్యంతో రైతుల కంట కన్నీరే మిగిలింది అనే బాధను ఎంపీటీసీ సభ్యులు మరియు ఆంధ్ర రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు వ్యక్త పరిచారు. బాపట్ల జిల్లా కర్లపాలెం మండల పరిషత్ సర్వ సభ్య సమావేశంలో బాపట్ల ప్రాంతంలో రైతులు పడుతున్న కష్టాల పై తన పదునైన వాక్చాతుర్యంతో %వీజు్ష% తాండ్ర గళం విప్పారు. బాపట్ల ప్రాంతంలోని అధికారులు కేవలం ఫోటో ల కోసం మాత్రమే పొలాలను సందర్శించడం పొలం పిలుస్తుంది, పొలం రమ్మంది, పొలం పొమ్మంది అనే కార్యక్రమాల పేరుతో ఫోటోలకు మాత్రమే పరిమితం అవ్వటం చాలా బాధాకరం అని ఎద్దేవా చేశారు. పచ్చి మిర్చి రైతులు ధరలు లేక అల్లాడిపోతుంటే అధికారులు మాత్రం చోద్యం చూస్తూ ఉన్నారే తప్ప రైతులను ఆదుకొనే చర్యలు తీసుకోవటానికి కనీస చర్యలు కూడా తీసుకోవటానికి ప్రయత్నించక పోవటం విస్మయానికి గురి చేసింది అని తెలియ జేశారు. ఇప్పుడు ధాన్యం కొనుగోలు విషయంలో కూడా అధికారుల తీరును తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఎంపీటీసీ తాండ్ర దుయ్యబట్టారు. కేవలం బాపట్ల ప్రాంతంలో రైతులు పండించిన ధాన్యానికి గిట్టు బాటు ధర లేక



అసలు ధాన్యం కొనే వారు లేక ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో అర కోర రేటు కు అమ్ముకుంటూ మోసపోతున్నారు అని తన ఆవేదనను వ్యక్తం చేశారు. మిల్లర్ల తో అధికారులు కూడా కుమ్మక్కై రైతులను పట్టించుకోవటం లేదా అనే అనుమానం కూడా కలుగుతుంది అని తెలియ జేశారు. ఇప్పటికైన అధికారులు తీరు మార్చుకొని, ప్రభుత్వంతో చర్చించి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# కాకినాడ జిల్లా కేంద్రంలో దాహం.. దాహం.. దాహం..

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు ) ఏప్రియల్ 3 :-అమృత పైపులైన్ల మార్పిడి వలన ముడి నీటి భూగర్భ పైపులైన్ల లేకేజీలు నిత్యకృత్యం అయ్యేవిధంగా వున్నాయి.ప్రత్యక్ష పరిశీలనతో ప్రభుత్వానికి నివేదికపౌరసంక్షేమ సంఘందిన దిన గండం నూరేళ్ళ ఆయుష్షు చందంగా కాకినాడ నగర పాలక సంస్థ త్రాగునీటి సరఫరా తయారయ్యిందని పౌర సంక్షేమ సంఘం కన్వీనర్ సామాజిక వేత్త దూసర్లపూడి రమణ రాజు పేర్కొన్నారు. సామర్లకోట సాంబమూర్తి రిజర్వాయర్ నీటి నిల్వలను ఏ డి బి రోడ్డు విస్తరణలో చిద్రమైన నూతన పైపు లైన్లను పరిశీలించారు. ఈ సందర్భంగా రమణ రాజు మాట్లాడుతూ అమృత పథకంలో కోట్ల రూపాయలు వెచ్చించి సాంబమూర్తి రిజర్వాయర్ నుండి గోదావరి జలాల ముడి నీరు శశికాంత్ నగర్ కు చేరేందుకు వేసిన భూగర్భ పైపు లైన్లు నిర్మాణం విజన్ డాక్యుమెంట్ లేకుండా చేయడం వలన రోడ్డు విస్తరణలో వాటిని తొలగించి కొత్త పైపులు నిర్మాణం చేయాల్సిన పనులను జాతీయ రహదారి శాఖ నిర్వహి స్తున్నదన్నారు. ప్రస్తుతం వేసిన పైపు లైన్లు పాత పైపు లైన్లను మించిన నాణ్యత లేకపోవడం వలన అమర్చిన గొట్టాలు క్రింద బల్లపరుపుగా లైన్లు వేయక బరువుకు తొక్కేయడం వలన భారీ లీకేజీ ఏర్పడింద న్నారు. ఈ కారణంగానే గురువారం సాయంత్రం నుండి శుక్రవారం సాయంత్రం వరకు నీరు సరఫరా ఆగిపోయిన దుస్థితి వచ్చిందన్నారు. రోడ్డు విస్తరణలో గత రెండు నెలలుగా జరుగుతున్న పాత భూగర్భ పైపు లైన్లు మార్చి కొత్తవి అమర్చిన పనుల్లో నగర పాలక సంస్థ నుండి తగిన పర్యవేక్షక ఇంజనీర్ల బృందం లేకుండా దిగువ స్థాయికి విడిచి పెట్టడం వలన నాసిరకంగా పనులు పూర్తి చేసి కప్పెట్టడం జరిగిందన్నారు. ఏడిబి రోడ్డు పనులు పూర్త య్యాక సంబధిత కేంద్ర కాంట్రాక్టర్లు వెళ్ళిపోతా రని ఆ తరువాత ఏర్పడే లీకేజీలు నగర పాలక సంస్థ భరించా ల్సి వుంటుందని ఈ రకంగా ఏడాది పొడవు నా ఇదే రకమైన త్రాగు నీటి సరఫరా నిలిపి వేయడం జరుగుతుం దన్నారు. సాంబమూర్తి నగర్ రిజర్వాయర్ లో నాలుగు అడుగుల మేట పేరుకుపోయి వుండగా గోదావరినీరు నిల్వల సామర్థ్యం 35అడుగులు వుండాల్సి వుండగా 31న్నర అడుగుల వరకు నిల్వవుంద న్నారు. రిజర్వాయర్ గట్లు జారిపోతున్న దుస్థితి వుందన్నారు. రెండు దశాబ్దాల క్రిందట వేసిన గట్లు నెర్రెలు వేసి జారి పోకుండా వుండే రివెంట్మెంట్ పనులు చేయలేదన్నారు. అడుగున మేట వేసిన నాలుగు అడుగులు సిల్ట్ వ్యర్థాలు తీయక పోవడం వలన 26న్నర అడుగులకు మాత్రమే నీటి నిల్వల లెక్క పరిమితం అవుతున్న దన్నారు. ప్రస్తుతం భూగర్భ పైపు లైన్ల ద్వారా వున్న నీటిని లీకేజీ వద్ద పూర్తిగా వదిలేస్తే తప్ప రిపేర్లు చేయలేని వాతావరణం వుందన్నారు. ఈ మేరకు గొట్టాల్లో నీరు లేకుండా చేయడానికి 18లక్షల కిలో లీటర్ల నీరు



వృధా చేందుతు న్నదన్నారు. కార్పోరేషన్ పనుల్లో ముందుచూపు నిర్వహణ లేకపోవడం వలన అమృత పథకం పనుల్లో భూగర్భ పైపు లైన్లు అమర్చి వృధా చేయగా ఇప్పుడు నాసిరకం పైపులతో మార్పు జరిగి తొలి విఘ్నం భారీగా ఏర్పడిందన్నారు. ఈ విఘ్నాలు నిరంతరం జరిగే విధంగా వున్న వైఖరి అక్కడ జరిగిన బాధ్యతారాహిత్య పనుల్లో స్పష్టంగా తెలుస్తున్నదన్నారు. ఆరట్లకట్ట వద్ద మోటార్ల పంపింగ్ ద్వారా ప్రతినెల లక్షల రూపా యల కరెంటు బిల్లులు వృధా అవుతున్నాయ న్నారు. ధవళేశ్వరం నుండి భూగర్భ పైపు లైన్ల మార్గాన్ని ఏర్పాటు చేస్తే కరెంటు ఖర్చులు భారాలుఉండవన్నారు. పోలవరం ప్రాజెక్టు వలన గోదావరి నీటి నిల్వలు తగ్గుతాయన్న బెడద వుంటే ఏలేశ్వరం ప్రాజెక్ట్ నుండి భూగర్భ పైపు లైన్లు అమరిక చేయిస్తే శాశ్వత సురక్షిత ముడి నీరు లభ్యం అవుతుంద న్నారు. ప్రస్తుతం చేరుతున్న ముడినీరు విధ్వంసకరంగా వుంటున్న తీరు తొలగు తుందన్నారు. గత ప్రభుత్వంలో ఈ ప్రాజెక్ట్ కరోనా విపత్తు వలన ఆగిపోయిందని ప్రస్తుతం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూటమి గా వున్నందున రూ.300కోట్ల అంచనాతో వున్న భాగర్భ పైపు లైన్ల నిర్మాణాన్ని పూర్తి చేయించాలని పౌర సంఘం కన్వీనర్ సామాజిక వేత్త దూసర్ల పూడి రమణ రాజు కోరారు. జ్యోతుల సీతారామ మూర్తి హయాంలో 25 సంవత్సరాల విజన్ వలన త్రాగునీరు దక్కిందన్నారు. ప్రస్తుతం స్మార్ట్ సిటీ కి తగిన గ్రేటర్ అప్ గ్రేడ్ విజన్ లేకపోవడం వలన ప్రజాధనం దుర్వినియోగ మవుతున్నదన్నారు. కాకినాడకు శాశ్వత స్థాయిగా భూగర్భ పైపు లైన్ల ద్వారా పంపింగ్ అవసరం లేని రీతిలో ఫిల్టర్ బెడ్స్ నిర్మాణం వున్న వాటర్ వర్క్స్ కు శశికాంత్ నగర్ పాయింట్ కు ముడి నీరు చేరే ప్రణాళిక అమలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్పోరేషన్ లో కమీషనర్ సిటీ ఎమ్మెల్యే రూరల్ ఎమ్మెల్యే పార్లమెంట్ మెంబర్ రాజ్యసభ సభ్యులు శాసన మండలి సభ్యులు సమీక్ష నిర్వహించే సంప్రదాయం లేకపోవడం వలన సమస్యలు జఠిలం అవుతున్న దుస్థితి వుందన్నారు. సి ఎం డిప్యూటీ సి ఎం కాకినాడ జిల్లా కేంద్రంలో పరిస్థితులు మెరుగుపర్చాలని కోరారు. ప్రత్యేక నివేదిక ను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు పంపించారు.

# డాక్టర్ బాబు జగజీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ శన్మోహన్ సగిలి కాకినాడ, ఏప్రిల్ 3 (నిజం ప్రతినిధి): ఏప్రియల్ 5 వ తేదీన డాక్టర్ బాబూ జగజ్జీవన్ రామ్ 117 వ జయంతి ని ఘనంగా నిర్వహించడం జరుగుతుందని కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలిఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 5 వ తేదీన ఉదయం 9.30 గంటలకు కాకినాడ లయన్స్ లేడీస్ రిక్రియేషన్ క్లబ్ , ఇంద్ర పాలెం వద్ద గల బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహం కు పూలమాలలు వేసి డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ 117 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో అత్యధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి కోరారు.



# సమస్యలు వెలికితీస్తూనే బాధితులకు అండగా నిలవడం అభినందనీయం

**- ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట సేవా ప్రస్థానం స్ఫూర్తిదాయకం**

**- ఉగాది సేవా పురస్కారం అందుకున్న జర్నలిస్టులకు అభినందనలు**

**- కాపు సంఘం ఆధ్వర్యంలో సభ్యులకు సత్కారం**

చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) ఏప్రియల్:03చిలకలూరిపేట: ప్రజల సమస్యలను వెలికితీస్తూనే, అభాగ్యులను ఆదరించటం, వారికి చేయూతనందించటం అభినందనీయమని కాపు సంఘం నాయకులు అంకిరెడ్డి రమేష్ అన్నారు. ఉగాది సందర్భంగా ఇటీవల ఏపీడబ్ల్యూజేయు అనుబంధ ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట చేసిన సేవలకు జిల్లా కలెక్టర్ పి అనిల్ బాబు, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ,నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు చేతుల మీదుగా సేవ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం సంఘ కార్యాలయంలో ఏపీడబ్ల్యూజే యు జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ ,ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, అడపా అశోక్ కుమార్, క్లబ్ కార్యదర్శి షేక్ దరియా వలి లను ఘనంగా సన్మానించారు. క్షేత్రస్థాయిలో పర్యటించే జర్నలిస్టులకు ప్రజా సమస్యలపై అవగాహన ఉంటుందని, వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వారిధి లా పనిచేస్తూనే, మరోవైపు జర్నలిస్టులే సేవా కార్యక్రమాల్లో నిమగ్నం అవ్వటం శుభపరిణామం అని కొనియాడారు. నాటి కరోనా విపత్కర పరిస్థితుల నుంచి ప్రజలకు సేవలు అందిస్తూ విజయవాడ వరద బాధితులకు మేమున్నామని ఆపన్న హస్తం అందించిన జర్నలిస్టు మిత్రుల సేవలు స్ఫూర్తిదాయకమని తెలిపారు.





యువ జర్నలిస్టులు సేవా దృక్పథం కలిగి ఉండి స్ఫూర్తిదాయకంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వరి కూటి నాగేశ్వరరావు, సురం రవి. బైరా సతీష్, రాష్ట్ర బీసీ సంఘం నేత మాదాసు పృథ్వీ సాయి, చక్రి, తేజ, షేక్ అబ్దుల్ ఖాదర్, బాలాజీ సింగ్, ఎన్ , శ్రీకాంత్ షేక్ సాధిక్. కే, సాంబశివరావు, అంకిరెడ్డి మిత్రమండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సాయిరాం గ్రాండ్ కన్వర్షన్ హాల్ ప్రారంభోత్సవం

బాపట్ల (నిజం చెపుతాం)బాపట్ల పట్టణం హనుమంతురావు కాలనీలో సాయిరాం గ్రాండ్ కన్వర్షన్ హాల్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొని పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మరాజు ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు బండి రామ్మూర్తి నాయుడు వారి కుటుంబ సభ్యులు బాపట్ల పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు, అధికారులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు





# పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి తిరుణాల మహోత్సవంలో బాపట్ల ఎమ్మెల్యే

బాపట్ల (నిజం చెపుతాం)కర్లపాలెం మండలం ఎట్రావారిపాలెం శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి తిరునాళ్ళ మహోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు గారు,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చీరాల గోవర్ధన్ రెడ్డి గారు మరియు పలువురు కూటమి నాయకులు, భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# వనపర్తి జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు

**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 02 (నిజం చెపుతాం)ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు, సమావేశాలు, బహిరంగసభలు నిషేధం.శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా వనపర్తి జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు "30 పోలీస్ ఆక్ట్" అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. 30 పోలీస్ ఆక్ట్ ఈ నెల, ఏప్రిల్ 01 నుండి 30 వరకు అమల్లో ఉన్నందున జిల్లాలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు,సమావేశాలు,ఊరేగింపులు, ధర్నాలు,ఫంక్షన్ హాల్లో కార్యక్రమాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమిగూడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. అనుమతులు లేకుండ పై కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు, జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. సోషల్ మీడియా నందు అనవసరమైన విషయాలను, రాజకీయ నాయకుల, కుల మతాల మధ్య చిచ్చు పెట్టే అంశాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమోదు చేయబడతాయని తెలిపారు. చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని తెలిపారు. నిషేధంలో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా అందరూ పాటించాలని ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తు దరఖాస్తు చేసుకునే అనుమతులు తీసుకోవాలని ఎస్పీ కోరారు.

# రేషన్ కార్డుదారులు సన్న బియ్యం సద్వినియోగం చేసుకోవాలి





**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 02 (నిజం చెపుతాం)పేదలకు నాణ్యమైన సన్న బియ్యం అందించాలనే ఉద్దేశంతోనే, ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ ప్రారంభించిందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు.గురువారం శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని రెండవ నెంబర్ రేషన్ దుకాణాన్ని అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, ఆర్డీఓ సుబ్రహ్మణ్యం తో కలిసి సందర్శించి, రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారు. అనంతరం రేషన్ దుకాణంలో ఉన్న స్టాక్ రిజిస్టర్, బియ్యం పంపిణీ చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. బియ్యం తీసుకోవడానికి వచ్చిన స్థానికులతో కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఉచిత సన్న బియ్యంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇకనుంచి ప్రతి నెల తెల్ల రేషన్ కార్డుదారులందరికీ సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని చెప్పారు.ఇరిగేషన్ సూపరిండెంట్ ఇంజనీర్ శ్రీనివాస్, సి సెక్షన్ సూపర్డెంట్ కిషన్, శ్రీరంగాపూర్ డిప్యూటీ తహసీల్దార్ అనురాధ, గ్రామస్థులు, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# ఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలిసిన పెబ్బేరు నూతన ఎస్సై గంగిరెడ్డి యుగంధర్ రెడ్డి



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 02 (నిజం చెపుతాం)గురువారం రోజు పెబ్బేరు ఎస్సై గంగిరెడ్డి యుగంధర్ రెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన పెబ్బేరు ఎస్సై జిల్లా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ ని కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని శాంతి భద్రతల పరిరక్షణలో అప్రమత్తంగా ఉండాలని సూచించారుజి,యుగంధర్ రెడ్డి వనపర్తి జిల్లా పెద్దమందడి పోలీస్టేషన్లో ఎస్సైగా విధులు నిర్వహిస్తూ పెబ్బేరుకు బదిలీపై వచ్చారుపెబ్బేరు ఎస్సైగా పనిచేసిన హరిప్రసాద్ రెడ్డి వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయానికి బదిలీపై వెళ్ళారుశాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరిస్తూ ఆయన ప్రజలను కోరారు.

# జానంపేట రామసముద్రం చెరువుకు సంబంధించి అన్ని రికార్డులు పరిశీలించాలి





**- లోకాయుక్తకు పూర్తి నివేదికకు సమర్పిస్తాం**
**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 02 (నిజం చెపుతాం)శ్రీరంగాపురం మండల పరిధిలోని జానంపేట చెరువు నీటి వల్ల తమ భూములు మునుగుతున్నాయని, మునిగిన తమ భూములకు ప్రభుత్వ నష్టపరిహారం చెల్లించాలంటూ చెరువు ఆయకట్టు రైతులు ఇదివరకు లోకాయుక్తలో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో లోకయుక్త కు నివేదిక సమర్పించడం కొరకు జిల్లా కలెక్టర్ గురువారం నాడు అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, ఇరిగేషన్ సూపరిండెంట్ ఇంజనీర్ శ్రీనివాస్, ఆర్డీవో సుబ్రహ్మణ్యంతో కలిసి చెరువు పరిసరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అక్కడికి వచ్చిన జానంపేట గ్రామ రైతులు, పిటిషన్ దారులతో మాట్లాడి, పరిస్థితులను తెలుసుకున్నారు. చెరువు నీటి వల్ల మునుగుతున్న తమ భూముల సమస్య గురించి రైతులు కలెక్టర్ కు విన్నవించారు.కలెక్టర్ మాట్లాడుతూ అన్ని రికార్డులు పరిశీలించిన అనంతరం లోకాయుక్తకు పూర్తి నివేదిక సమర్పించడం జరుగుతుందని తెలిపారు.

# ఆహార భద్రత ద్వారా రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ - కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేశమళ్ళ కృష్ణ.



వెల్దండ (నిజం చెపుతాం) ఏప్రిల్ 3:వెల్దండ మండలం పెద్దాపూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టతకంగా చేపడుతున్న సన్న బియ్యం పంపిణి కార్యక్రమన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేశమళ్ళ కృష్ణ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కడుపునిండ ఆహారం అందించడమే ధ్యేయంగా ఆహార భద్రత ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్న బియ్యం అందించాలనే మంచి ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని మొదలుపెట్టారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సైదమ్మ, గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు గుద్దటి లక్ష్మారెడ్డి, కాటిక రామస్వామి, నెంట శ్రీను, కేశమళ్ళ చెన్నమ్మ, వరికుప్పల తిర్పతమ్మ, ఆంజనేయులు, రాఘవులు, జంగయ్య, లక్ష్మినారి,వెంకటయ్య, రాములు, కృష్ణయ్య, బాలయ్య,సుధాకర్ శ్రీశైలం,మహేష్, ప్రవీణ్,కిరణ్, అరుణ్ కుమార్, గ్రామ పంచాయితీ సిబ్బంది, డీలర్స్ కేశమళ్ళ బిక్షపతి, గజ్జె రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# చట్టాలపై అవగాహన కల్పిస్తున్న హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ టీం...



తల్లాడ ఏప్రిల్ 3 (నిజం చెప్తాను) ఈరోజు ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ గరికపాడు జడ్పీహెచ్ఎస్ హై స్కూల్ టీచర్స్ ని మరియు గరికపాడు అంగన్వాడి వన్ సెంటర్ టీచర్స్ ని మర్యాదపూర్వకంగా కలిసినటువంటి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ తేల్లూరి చిన్న ఏసు హై స్కూల్ పిల్లలకు చట్టాల పట్ల హక్కుల పట్ల అవగాహన చేసేటందుకు అవకాశం ఇవ్వండి అని అడగగా వెంటనే స్పందించి అవకాశం ఇస్తానన్నటువంటి ఉపాధ్యాయులకు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నాను అదేవిధంగా అంగనవాడి స్కూలు చిన్నపిల్లల పట్ల ఎండాకాలం చేత తగిన జాగ్రత్తలు తీసుకోవాలి టయానికి భోజనం తినిపించాలి ఎండాకాలం చేత చిన్న పిల్లల పట్ల ఆరోగ్యం తగిన జాగ్రత్తలు తీసుకోవాలి గర్భిణీ స్త్రీలు పట్ల బాలింతల పట్ల తగిన జాగ్రత్తలు టీచర్స్ తీసుకోవాలి అదేవిధంగా యొక్క మీటింగ్ ముఖ్యాంశము సమాచార హక్కు చట్టము వినియోగదారులకు చట్టము చట్టం విద్య హక్కు చట్టం పోక్సో చట్టం సైబర్ నేరాలు బాల్య వివాహ చట్టాలు గురించి చెప్పటం అందుచేత అవకాశం ఇవ్వండి అని అడగగా వెంటనే అవకాశం ఇచ్చినటువంటి ఉపాధ్యాయులకు ప్రత్యేక కనుక కృతజ్ఞతలు

# దొడ్డి కొమరయ్య 98వ జయంతి ఉత్సవం

**- మాజీ ఎంపీటీసీ శ్రీశైలం..**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 02 (నిజం చెపుతాం)తెలంగాణ సాయుధ రైతంగా పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య 98వ జయంతి ఉత్సవం హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో జరిగింది ఇట్టి కార్యక్రమనికి నాగాపూర్ నుండి దొడ్డి కుటుంబ సభ్యులు దొడ్డి శ్రీశైలం మాజీ ఎంపీటీసీ. దొడ్డి మల్లేష్ దొడ్డి హనుమంతు దొడ్డి శంకరయ్య దొడ్డి రాములు దొడ్డి జానయ్య దొడ్డి కృష్ణయ్య దొడ్డి రాములు పాల్గొని దొడ్డి కొమరయ్య మనుమడు అయినా దొడ్డి చంద్రంని శాలువా కప్పి సన్మానించారు...దొడ్డి కొమరయ్య జయంతిలో దొడ్డి కుటుంబ సభ్యులను కలుసుకోవడం ఆనందంగా ఉంది అని దొడ్డి చంద్రం తెలియచేసారు.

# కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



భద్రాచలం ఏప్రిల్ 3 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:వెంకటాపురం మండలంలో కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ తెల్ల వెంకట్రావు,మండలంలో రాష్ట్ర ప్రభుత్వం ఆడబిడ్డ పెళ్లి చేసి ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో ఒక్క కుటుంబానికి 1,00,116 రూపాయలు చొప్పున మొత్తం 28 కుటుంబాలకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కలను సంబంధితలకు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, చేతుల మీదగా ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల అధికారులు, మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సి ఆర్ పి ఏఫ్ 141 గిరిజన సంక్షేమానికి శక్తి, జీవన మార్పుకు దీప్తి!

భద్రాచలం ఏప్రిల్ 3 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:2025 జనవరి నుంచి మార్చి వరకు, కొత్తగూడెం మరియు అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో, సి ఆర్ పి ఏఫ్141 బెటాలియన్ భద్రాచలం,యటపాక,దుమ్మగూడెంచెర్ల, ఏడుగురాళ్లపల్లె మరియు అల్లిగూడెం గ్రామాల గిరిజన సముదాయాల అభివృద్ధికి నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించింది. గ్రామీణులకు డిజిటల్ అక్షరాస్యత. జీవనోపాధి అవకాశాలు వంటి రంగాల్లో శిక్షణ అందించడం ద్వారా, ఆర్థిక స్వయం సమృద్ధిని పెంపొందించడం. సామాజిక స్థిరత్వాన్ని బలపరచడం, మరియు భవిష్యత్తును మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ మూడు నెలల కాలంలో, సి ఆర్ పి ఏఫ్ 141 బెటాలియన్ ఈ మారుమూల ప్రాంతాల్లో స్థిరమైన మార్పు తీసుకువచ్చి. స్థానిక ప్రజలకు ఆత్మవిశ్వాసం, స్వయం ఉపాధి అవకాశాలు, మరియు వెలుగు నిండిన భవిష్యత్తును అందించేందుకు కృషి చేస్తోంది. జీవనోపాధి ద్వారా సమృద్ధి, ఆర్థిక స్వావలంబనకు మార్గం!సివిక్ యాక్షన్ ప్రోగ్రామ్ 2025 కింద, సి ఆర్ పి ఏఫ్ 141 బెటాలియన్ ఈ గ్రామాలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు వివిధ ఆదాయ వృద్ధి కార్యక్రమాలను ప్రారంభించింది. గ్రామస్తులకు స్వయం సమృద్ధిని అందించేందుకు, కొవ్వొత్తుల తయారీ. అగరబత్తి ఉత్పత్తి, డిటర్జెంట్ తయారీ వంటి రంగాల్లో నైపుణ్యశిక్షణతో పాటు, అవసరమైన పరికరాలు మరియు సామాగ్రిని అందించింది. అంతేకాకుండా, గ్రామస్థులకు తేనెటీగ పెంపకం సరికొత్త ఉపాధి అవకాశాన్ని అందించింది. తేనె సేకరణతో పాటు, వ్యవసాయ అభివృద్ధికి ఇది మేలు చేసేది. తేనెటీగల పరాగసంపర్కం వల్ల పంటల దిగుబడి గణనీయంగా పెరిగింది తదుపరి సాంకేతికత ప్రాముఖ్యతను గుర్తించి, కంప్యూటర్ ప్రోగ్రామ్స్, డిజిటల్ నైపుణ్య శిక్షణ, ఇంటీరియర్ డిజైనింగ్, 3డి మోడలింగ్ వంటి కోర్సులను ప్రవేశపెట్టింది. ఈ కార్యక్రమం యువతకు కొత్త ఉద్యోగ అవకాశాలను తెరవడంతో పాటు, భవిష్యత్తుకు అవసరమైన నైపుణ్యాలను అందిస్తుంది. ఇలా సి ఆర్ పి ఏఫ్ 141 బెటాలియన్. గ్రామాల ఆర్థిక స్వావలంబనను పెంపొందించి, స్వయం ఉపాధి అవకాశాలు అందిస్తూ, పేదరికం తగ్గించేందుకు కృషి చేస్తోంది.నమ్మకాన్ని పెంపొందిస్తూ, శాంతిని నెలకొల్పుతూ స్నేహపూర్వక పోలీసింగ్ మరియు నేర్చుకునే అవకాశాలను అందించడం ద్వారా, బెటాలియన్ తన అంకితభావంతో స్థిరమైన అభివృద్ధిని ప్రోత్సహిస్తోంది. ఇది స్థానిక కమ్యూనిటీలను శక్తివంతం చేసి, ఎవరూ వెనుకబడిపోకుండా చూసుకుంటోంది. ఈ ప్రయత్నాల ప్రభావంగా, అనేక మంది నక్సల్స్ మరియు వారి మద్దతుదారులు శాంతి మరియు అభివృద్ధిని స్వీకరించి లొంగిపోయారు. బెటాలియన్ ప్రభావం భద్రతకు మాత్రమే పరిమితం కాకుండా, సమాజానికి ఆశాకిరణంగా మారి, మార్పుకు దారితీసే శక్తిగా నిలుస్తోంది.

# విద్యార్థులపై అక్రమంగా లాఠీచార్జీలు అరెస్టులను ఖండిస్తున్నాం

**- బిఆర్ఎస్ విద్యార్థి యువజన సంఘాల డిమాండ్**

భద్రాచలం ఏప్రిల్ 3 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీభూములనుకాపాడాలి.యూనివర్సిటీ భూములు లాక్కునే ప్రయత్నం రేవంత్ రెడ్డి సర్కార్.మానుకోవాలి.మూగజీవాల రోదన ప్రభుత్వానికి కనబడటం లేదా.విద్యార్థి, యువజన సంఘాల డిమాండ్.గత మూడు రోజులుగా హైదరాబాద్.సెంట్రల్.యూనివర్సిటీలో రేవంత్ రెడ్డి సర్కారు అక్రమంగా విద్యార్థులను భయభ్రాంతులను గురి చేస్తూ లాఠీ ఛార్జ్ చేస్తూ ఏదో ఒక విధంగా భూములు లాక్కోవాలని ప్రయత్నం చేస్తున్నారని, కాపాడాలి అని మూగజీవాలు మొత్తుకున్నా ప్రకృతి నీ నాశనం చేయడం కోసం రేవంత్ రెడ్డి సర్కార్ కంకణం కట్టుకుందని, సెంట్రల్ యూనివర్సిటీ భూములు కాపాడాలని రాష్ట్రవ్యాప్తంగా సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులకు అన్ని వర్గాల ప్రజలు మద్దతు



తెలపాలని బిఆర్ఎస్ విద్యార్థి విభాగం మండల అధ్యక్షులు కొలిపాక శివ, నియోజవర్గ నాయకులు కీసరి యువరాజు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు ఆకోజు పృథ్వి, జాగు సాయిరాం, గొల్ల గణేష్, రోహిత్ పాషా ఉన్నారు.

# రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయం

**- విశేష ప్రతిష్ఠా మహెూత్సవ%శీ**

%బోనకల్, ఏప్రిల్ 4, నిజం చెపుతాం:బోనకల్ మండల పరిధిలో దేవుడమ్మ గుడి ప్రాంగణం, గోవిందాపురము (ఎల్) శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ, పరమేశ్వర, రామపరివారము, లక్ష్మీ తిరుపతమ్మ సమేత గోపయ్య స్వామి, సత్తెమ్మ, మైసమ్మ, గంగమ్మ తల్లి, ధ్వజస్తంభం, నాగేంద్ర స్వామి, పోతురాజు స్వామి వార్ల విగ్రహ ప్రతిష్ఠా మహెూత్సవము మూడవ రోజు శ్రీ రేణుక ఎల్లమ్మ, ధ్వజ స్తంభ ప్రతిష్ట మహెూత్సవాలు. -వేద పండితుల ఆధ్వర్యంలో పూజకార్యక్రమాలు. శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయలో గురువారం



రోజు అంగరంగ వైభవంగా ప్రతిష్టాపన మహెూరీత్సవాలు కొనసాగాయి. ఆలయ నిర్మాణ కమిటీ, ధర్మకర్త డాక్టర్ వెంకటేశ్వర్లు ఇసంపల్లి, డాక్టర్ రోజా రమణి, పర్యవేక్షణలో అత్యంత భక్తి శ్రద్ధలతో కార్యక్రమాలు ఆహ్లాదకరంగా పండగ వాతావరణంలో జరిగినవి. అన్నదాన కార్యక్రమాన్ని బోనకల్ సబ్ ఇన్స్పెక్టర్ కడగండ్ల మధుబాబు ప్రారంభించారు, కార్యక్రమంలో ఆలయ కమిటీ ఇసంపల్లి వెంకటేశ్వర్లు, వెంకటరమణ, నిర్మల, గ్రామ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి, ఆ భగవంతుని కృపకు పాత్రులు అయ్యారు, ఈ కార్యక్రమంలో వేద పండితులు, అర్చకులు, తదితరులు ఉన్నారు

# శివారు కాలనీలలో నిఘా పెంచాలి..

**- దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షురాలు పూజల లక్ష్మి**
**-పట్టణ ఎస్ఐ ని అభినందించిన దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్**

భద్రాచలం ఏప్రిల్ 3 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పట్టణవ్యాప్తంగా ఉన్న శివారు కాలనీలలో సాయంత్రం వేళ పెట్రోలింగ్ నిర్వహించి ఆ ప్రాంతాలపై నిగ పెంచాలని దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు పూజల లక్ష్మి కోరారు. గురువారం ఆ కమిటీ ఆధ్వర్యంలో పట్టణ ఎస్సై రామకృష్ణ ను కలిసి పలు సమస్యలపై విన్నపించారు. నాలుగు రాష్ట్రాలకు సరిహద్దుగా ఉన్న భద్రాచలం పట్టణంలో యువత మత్తు పదార్థాలకు బానిసలుగా మారుతున్నారని మైనర్లు కూడా మత్తు పదార్థాలకు అలవాటు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలోని శివారు ప్రాంతాలలో రాత్రివేళ ఆడపిల్లలు తిరగాలంటే ఆందోళనకర పరిస్థితులను ఏర్పడుతున్నాయని శివారు ప్రాంతాలలో పోలీసు వాహనాలను అర్ధరాత్రి వేళ పర్యటించి శాంతిభద్రతల పెంపొందించేందుకు కృషి చేయాలని



కోరారు. యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్లు ఏర్పాటు చేయాలని అటువంటి కౌన్సిలింగ్ నిర్వహణ కార్యక్రమాలకు దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ సహకరిస్తుందని తెలిపారు అనంతరం ఎస్సై రామకృష్ణను శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం ఇచ్చి అభినందించారు ఈ కార్యక్రమంలో దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్థానిక ప్రజా సమస్యల పైన ఇంటింటి సర్వే జరపాలని సిపిఎం పార్టీ బూర్గంపాడు మండల కమిటీ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి ఏప్రిల్ గురువారం.3 నిర్ణయించడం జరిగింది
సారపాక సిపిఎం పార్టీ కార్యాలయం పాపినేని సరోజన అధ్యక్షున జరిగిన కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి పాల్గొని ప్రజా సమస్యలపై సర్వే చేయాలని ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల తో పాటు స్థానిక సంస్థల పైన సర్వే చేయాలని
సిపిఎం రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు
ఈ సర్వేలు జరుగుతున్నాయని
ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు ఉపాధి కార్మికులకి 12000 వృద్ధాప్య పింఛన్లు 4000 మా లక్ష్మి పేరుతో 2500 కళ్యాణ లక్ష్మి తో పాటు తులం బంగారం రైతు రుణమాఫీ రైతు బంధు పోడు భూములు పట్టాలు మంచినీళ్లు సమస్య
ఇంటి నెంబర్లు తో పాటు
ఉపాధి కార్మికులకు పని గ్యారంటీ చూపించాలని ఇంకా ఇతర సమస్యల పైన
ఈ నెల లాస్ట్ వరకు సర్వేలు చేయటం గ్రామపంచాయతీ ఆఫీస్ ముందు ధర్నాలు నిర్ణయించడం మండల కేంద్రంలో పెద్ద ఎత్తున ప్రజా సమస్యల పైన ఆందోళన పోరాటం చేయాలని అన్నారు అదేవిధంగా మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ



ఈ మండలంలో అనేకమైన సమస్యలతో పాటు గ్రామపంచాయతీ కార్మికులు మూడు నెలలు వేతనాలు రాకపోవటం వీటి అన్నిటి పైన స్థానిక సమస్యల పైన ప్రజలు సహకరించాలని
ఆ రకంగా మన
హక్కుల గురించి గొంతు ఎత్తి నిలదీయాల్సిన అవసరం ఎంతైనా ప్రజల పైన ఉందని అన్నారు ఇంకా ఎంత కాలం ఉందాం అందరూ సహకరించాలని డిమాండ్ చేశారు
ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు అబిదాకనకం వెంకటేశ్వర్లుగుంటుక కృష్ణ తదితరులు8

# శ్రీరామనవమి తిరుకల్యాణం కి బియ్యం వితరణ

**- జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, ఏఇడి ఇండియాఫౌండేషన్ సహకారం తో అందజేత.**

భద్రాచలం ఏప్రిల్ 03 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ఏప్రిల్6 వ తేదీన దక్షిణ అయోధ్య భద్రాచలం లో శ్రీరామ నవమి సందర్భంగా శ్రీ సీతారామచంద్రస్వామి తిరు కళ్యాణమునకు విచ్చేసిన భక్తులకు అన్నదాన నిమిత్తం జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అమెరికాలోని ఏ ఐ డి ఇండియా ఫౌండేషన్ 20 బస్తాలు బియ్యం(5 కింటాళ్ల )ని భద్రాచలం దేవస్థానం కార్యనిర్వాహణ అధికారి రమాదేవి కి జేడీ ఫౌండేషన్ సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయఈఓ మాట్లాడుతూ జేడీ ఫౌండేషన్ కి, అమెరికా లో ఉన్న కూడా భద్రాచలం దేవస్థానం కి బియ్యం అందించిన ఏఐడి ఇండియాఫౌండేషన్ కి కృతజ్ఞతలు తెలిపారు. జేడీ ఫౌండేషన్ వారు ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ, భద్రాచలం పేరు ని నలు దిక్కు లా చాటుతున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జేడీ ఫౌండేషన్ సభ్యులు హన్సి, సునీత, కడాలి నాగరాజు, యూసుఫ్ మియా, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ నిర్ణయం సింగరేణి మనుగడకు ప్రమాదం

**- సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్**
**- ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: ఏప్రిల్ 3 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం కేంద్ర ప్రభుత్వం తెలంగాణాలో బొగ్గు బ్లాకులు సింగరేణికి ఇవ్వడానికి నిరకరణ వల్లనే సింగరేణి భవిష్యత్తు ప్రశ్నర్ధకంగా మారిదని ఆవేదన వ్యక్తం చేశారు.బుధవారం రాత్రి కె యల్ మహేంద్ర భవన్ ఏఐటీయూసీ ఆఫిసులో ఇ పి ఆపరేటర్స్ జనరల్ బాడి బ్రాంచి వైస్ ప్రెసిడెంట్ రామనర్సయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిధిగా హాజరై రాజ్ కుమార్ మాట్లాడుతూకార్మికుల హక్కులతో పాటు సంస్థ మనుగడ కోసం పోరాటం చేయడానికీ ఏఐటీయూసీ సిద్ధంగా ఉందని అన్నారు. బొగ్గు బ్లాకుల కోసం టెండర్లలో వేయక తప్పదని అన్నారు. ఈ పి అపరేటర్స్ గ్రేడ్స్ మరియు ఇతర సమస్యల పరిష్కారనికి ఏఐటీయూసీ యాజమాన్యంతో చర్చించి పరిష్కరం చేయడం జరుగుతుందని బొగ్గు ఉత్పత్తిలో కీలక భూమిక పోషిస్తున్నరాని సమస్యలు వెంటనే పరిష్కారం చెయ్యాలని యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు. మే20న జరిగే దేశ వ్యాపిత సమ్మెను జయప్రదం చెయ్యాలని కార్మికులను పిలుపునిచ్చారు.
కార్మిక కుటుంబలకు మెరుగైన వైద్యంతో కార్మికుల కల సొంత ఇంటి పథకం రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి సంస్థ వెంటనే కమిటీ




వేసి అమలు చెయ్యాలని డిమాండు చేశారు.
బ్రాంచి కార్యదర్శి వై.రాంగోపాల్ మాట్లాడుతూ కలిసి కట్టుగావుండి పోరాటం చేస్తే ఏదైనా సాధించవచ్చని కార్మికులను విచ్చిన్నం చేసేవారిపట్ల జాగ్రత్తగా ఉండాలని ఎఐటీయూసీ ఎప్పుడు కార్మికుల పక్షమే అని అన్నారు. ఆఫీస్ బేరర్స్ పుల్లారావు గంగాధర్ ఆదేర్ల సురేందర్ ఆవుల నాగరాజు బి సురేందర్ రావు ఆడెపు రాజశేఖర్ శనిగరపు కుమారస్వామి పిట్ సెక్రెటరీస్ సాయి ప్రకాష్ రవి శరత్ మరియు కృష్ణ పాపరావు ఉసెన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శులతో సమావేశం

ఊర్కొండ న్యూస్03 నిజం చెబుదాం నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం ఈ రోజు
అందరు పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించిన రాజీవ్ యువ వికాసం పథకం క్రింద అర్హులైన యువతీ,యువకులు %ాదీవీమీా% ద్వారా ఆన్లైన్ లో ఈనెల 14 వ తేది వరకు దరఖాస్తులు చేసుకొనుటకు అన్ని గ్రామాల్లో దండోరా వేయించి విస్తృత ప్రచారం చేయుటకు పంచాయతీ కార్యదర్శులకు సూచించడం జరిగింది. అలాగే ఆన్లైన్ చేసిన వారు ఏరోజుకారోజు దరఖాస్తులను ఎంపీడీఓ కార్యాలయం యందు అందజేయుటకు కూడా తెలియపరచనైనది. ఈ పథకం క్రింద వారు ఎంచుకున్న పథకం ప్రకారం రూ. 50000/- లు, నుండి రూ. 400000/- ల వరకు లబ్ధిపొందవచ్చు. కనుక ఊర్కొండ మండల పరిధిలో గల అన్ని గ్రామాల్లోని నిరుద్యోగ యువత ఇట్టి పథకాన్ని సద్వినియోగం



చేసుకొనుటకు తెలియజేయనైనది.

# లిమహనీయులను స్మరించుకోవడం మన కర్తవ్యం..డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఏప్రిల్ 03 (నిజం చెపుతాం)కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తోందని డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని మంజులాపూర్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందామని ప్రతిజ్ఞ చేశారు. రాజ్యాంగాన్ని కాపాడుకునే బాధ్యత దేశంలోని ప్రతీ వ్యక్తిపై ఉందన్నారు. అందుకే ప్రజలను జాగృతం చేసేందుకు ప్రతీ గ్రామం, వార్డులో ఈ కార్యక్రమాన్ని తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు నందెడపు చిన్ను,ఖానాపూర్ నియోజకవర్గ జై బాపు ,జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమ ఇన్ ఛార్జ్ రామ్ భూపాల్,మాజీ మున్సిపల్ చైర్మన్ లు అప్పాల గణేష్, నిర్మల్ కార్యక్రమ ఇన్ ఛార్జ్ రాజురా సత్యం, సేవాదళ్ రాష్ట్ర నాయకులు ఎంబడి రాజేశ్వర్,కౌన్సిలర్లు నల్లూరి పోశెట్టి,దర్శనం సాయన్న ,నేరెళ్ల వేణు,ఎస్పీ రాజు ,సాయిండ్ల



శ్రీధర్,కత్తి నరేందర్ ,గంగోని బురాజ్,కొండ శ్రీనివాస్ ,గంగోని బురాజ్,వాజీద్ ఖాన్,జునైద్ మెమన్ ,అర్షద్,చిరంజీవి ,నర్సారెడ్డి ,నరేందర్,ఎంబడి రాకేష్ ,సభ కలీం,నాయకులు గాజుల రవికుమార్, , గడ్డింటి ప్రశాంత్ ,గుల్లె రాజన్న,తదితరులు పాల్గొన్నారు.

# చల్లబడ్డ వాతావరణం

**- ఉక్కపోతల నుండి ఉపశమానం కరుణించిన వరుణుడు శాంతించిన భానుడు**

తలమడుగు ఏప్రిల్ 03( నిజం చెపుతాం ): నిన్నటి వరకు భానుడి భగభాగలకు ఉక్కిరి బిక్కిరి అయినా ప్రజానీకానికి వరుణుడు వచ్చి చల్లభరిచాడు. ఈ రోజు ఉదయం నుండే మబ్బులతో వాతావరణం మొత్తం చల్లాబడింది ఉదయం పలు చోట్ల వర్షం కురవడం తో ప్రజలు సంతోషం వ్యక్తపరిచారు వరుణుడు కురవగా భానుడు శాంతించాడు ఎండ లేకపోవడం తో ఉష్ణోగ్రత్త తగ్గింది. ఒక వైపు ప్రజలు మరో వైపు రైతులు కూడా కాస్త సంతోషంగా ఉన్నారు. ఎందుకంటే ఎండలు ఎక్కువ ఉండడం తో పంటను కాపాడుకోవడానికి రైతులు రాయింబవళ్ళు కష్ట పడుతున్నారు నీరు అందక పంట ఎక్కడ ఎండి పోతుందో



అని పంట పొలం లేనే రోజులు గడిపేస్తున్నారు ఉదయం కాస్త వర్షం పడి వాతావరణం చల్ల బడడం తో వారికీ విశ్రాంతి దొరికింది. వేడికి ఫ్యాన్ కూలర్ల కింద ఉండే జనాలు బయట చల్లని వాతావరణన్ని పిల్లల పెద్దలు ఆస్వాదిస్తున్నారు. మరికొన్ని రోజులు ఇలాగే ఉంటే బాగుటుంది అని ఆశభావం వ్యక్తం చేస్తున్నారు.కొన్ని ప్రాంతాల్లో చిరుజల్లులు కురువగా,మరికొన్ని చోట్ల వర్షం దంచి కొట్టింది.కాగా ఎండల తీవ్రతతో ఇబ్బంది పడ్డ జనాలకు ఈ వర్షంతో కొంత మేరకు ఉపశమనం లభించింది.అయితే రాబోయే రెండు మూడు రోజుల వరకు వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ ప్రకటించింది..

# 10 వ సారి బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన అల్లూరి మల్లారెడ్డి కి పుష్పగుచంతో అభినందనలు తెలిపారు

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఏప్రిల్ 03(నిజం చెపుతాం) ఆదివాసీ కాంగ్రెస్ జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద్ నాయక్ మాట్లాడుతూ నిర్మల్ జిల్లా లో ఇటీవల మార్చి 27 తారీఖున నిర్మల్ జిల్లా బార్ అసోసియేషన్ గా ఎన్నికైన సందర్భంగా అల్లూరి మల్లారెడ్డి కి గురువారం రోజున వారి నివాసంలో ఆదివాసీ కాంగ్రెస్ జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద్ నాయక్ మహిళ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అల్లూరి కృష్ణ వేణి జర్నలిస్ట్ మాదిరే శ్రీనివాస్ పుష్పగుచం అందించి అభినందనలు తెలిపారు



# జై బాపు జై భీమ్ జై సంవిధాన్ లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



లోకేశ్వరం,ఏప్రిల్ 03( నిజం చెపుతాం) ఏఐసీసీ పిలుపు మరియు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు... మరియు అదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క గారి ఆదేశాల మేరకు లోకేశ్వరం మండలం లోని బాగాపూర్ గ్రామం లో గురువారం జై బాపు జైభీమ్ జై సంవిధన్ కార్యక్రమం లో పాల్గొన్నారు ముధోల్ మాజీ శాసనసభ్యులు జి విఠల్ రెడ్డి. ఈ కార్యక్రమం లోకేశ్వరం మండల ఇంచార్జి నిర్మల్ మాజీ ఎంపీపీ రమేశ్వరరెడ్డి మండల్ కన్వీనర్ సుదర్శన్ రెడ్డి, పి ఏ సి ఎస్ అధ్యక్షులు రత్నాకర్ రావు, మాజీ ఎంపీపీ భోజన్న,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సమరసింహారెడ్డి,నర్సారెడ్డి, జిల్లా ఎస్టి సెల్ అధ్యక్షులు నర్సయ్య, భోజరెడ్డి, ముధోల్ బ్లాక్ అధ్యక్షులు ముత్యం రెడ్డి, శంకర్ చంద్రే, శ్రీనివాస్ రెడ్డి, నియోజకవర్గం యూత్ అధ్యక్షులు షఫీ మండల కార్యకర్తలు మరియు గ్రామ విడిసి సభ్యులు, మాజీ గ్రామ పంచాయతీ మెంబర్ లు మహిళలు, యువకులు పాల్గొన్నరు. విట్టల్ రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ వ్రాసిన రాజ్యాంగం.. భగవత్ గీత ఖురాన్ లాంటిది దీన్ని మార్చేందుకు కొన్ని శక్తులు ప్రయత్నిస్తున్నాయి. ఈ ప్రయత్నాలను అడ్డుకొనే బాధ్యత భారతదేశం లో ఉన్న ప్రతి పౌరుడిది అన్నారు. ఆతరువాత ఇటీవల మంజూరు అయినా ఇందిరామ్మా ఇండ్ల కట్టడాలను పర్యవేక్షించారు.

# దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తి మరువలేనిది అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్



మరి అదిలాబాద్ బ్యూరో మార్చ్ 3 (నిజం చెపుతాం)గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో దొడ్డి కొమరయ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా దొడ్డి కొమురయ్య చిత్రపటానికి అదనపు కలెక్టర్, అధికారులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో దొడ్డి కొమురయ్య ముఖ్య భూమిక చేశాడని గుర్తు చేశారు. ఇటువంటి గొప్ప త్యాగధనులను స్మరించుకోవడం మనందరి బాధ్యత అని తెలిపారు. బడుగు బలహీన వర్గాల హక్కులను కాపాడడం కోసం ప్రాణ త్యాగం చేసిన గొప్ప వ్యక్తి దొడ్డి కొమురయ్య అని కొనియాడారు. ప్రభుత్వం మహనీయుల జయంతి, వర్ధంతులు అధికారికంగా నిర్వహించడం గొప్ప అభినందనీయమని పోరాట గాథలు భవిష్యత్తు తరాలు తెలుసుకుంటాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ దొడ్డి కొమురయ్య ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ అధికారి శ్రీనివాస్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శంకర్, మైనార్టీ సంక్షేమ అధికారి మోహన్ సింగ్, సిపిఓ జీవరత్నం, పలు కుల సంఘాల నాయకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అత్యాచార బాధితులకు మేమున్నాం అంటూ భరోసా కల్పించిన జిల్లా ఎస్పీ.జానకి షర్మిల




ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఏప్రిల్ 03 (నిజం చెప్పుతాం)పోలీస్ అక్క ప్రోగ్రాం లో భాగంగా జిల్లాలో గతం లో పి ఓ సి ఎస్ ఓ కేసు బాధితులు మరియు అత్యాచారానికి గురి అయిన బాధితులకు మేమున్నాం అని భరోసా కల్పిస్తూ భరోసా నిధుల నుండి అట్టి బాధిత మహిళలకు , మైనర్ ఆడ పిల్లలకు ఆర్థిక సహాయాన్ని అందించిన జిల్లా ఎస్పీ జానకి షర్మిల ముఖ్య కార్యాలయం లో మొత్తం 9 అత్యాచార మహిళా బాధితులకు ఆర్థిక సహాయ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. బాధితులకు భరోసా సెంటర్ అండగా ఉంటుందని వేదింపులు, అత్యాచారం, బాధిత మహిళలకు, పిల్లలకు ఒకే చోట మెడికల్, న్యాయసలహా, వైద్యం, కౌన్సిలింగ్, సైకాలజికల్ సమస్యలను ఇలా అన్ని సౌకర్యాలు ఒకే చోట కల్పిస్తూ రాష్ట్ర పోలీసు ఉమెన్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో భరోసా సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగినది అని అన్నారు. మహిళల భద్రతకు భరోసనిస్తూ, బాధిత మహిళలను, పిల్లలను హక్కున చేర్చుకొని, కొండంత ధైర్యాన్నిస్తూ, మహిళలు, పిల్లల సమస్యలకు తక్షణ పరిష్కారం చూపడమే లక్ష్యంగా భరోసా సెంటర్ సేవలు అందిస్తుందని జిల్లా ఎస్పీ.జానకి షర్మిల అన్నారు.

గతంలో చిన్న చిన్న మనస్పర్థలతో దూరంగా ఉంటున్న కుటుంబాలకు బరోసా సిబ్బంది తో కౌన్సిలింగ్ ఇచ్చి సుమారు 50 కి పైగా కుటుంబాలని కలపటం జరిగింది. జిల్లాలో మహిళల భద్రత కోసం వారి వెన్నతో ఉంటూ షి టీమ్, బరోసా సిబ్బంది తో మహిళల భద్రత కోసం నిరంతరం జిల్లా పోలీస్ సిబ్బంది పని చేస్తున్నారు. ముఖ్యంగా కోర్టు లో విచారణ లో ఉన్న పోక్సో మరియు అత్యాచార కేసులను నిరంతరం ఒక ప్రత్యేక పోలీస్ అధికారులతో ఎస్పీ సూచనలతో అపరాధులకు శిక్షలు పడేవరకు ప్రాసిక్యూషన్ అధికారుల సహాయంతో సాక్షులను ప్రవేశపెట్టి నేర నిరూపణ చేయటం జరుగుతుంది. దీని ఫలితంగా గత సంవత్సరం జనవరి నుండి ఇప్పటి వరకు 9 కేసుల్లో నేర నిరూపణ అయ్యి దోషులకు శిక్షలు పడ్డాయి అని తెలియజేసారు. ఇటువంటి కేసుల పర్యవేక్షణ కోసం ఆదిలాబాద్ కోర్టు లో జిల్లా నుండి ఒక పర్యవేక్షణాధికారిని నియమించటం జరిగింది. జిల్లాలో మహిళలపై అఘాయిత్యాలు చాలా తగ్గుముఖం పట్టాయని అన్నారు. కార్యక్రమం లో నిర్మల్ జిల్లా ఎస్పి తో పాటు భరోసా ఇన్చార్జి మహిళా ఎస్ఐ పెర్సిస్, భరోసా సిబ్బంది జ్యోతి, శిరీష, స్వప్న, సుమలత పాల్గొన్నారు

# ఎస్సై లేని పోలీస్ స్టేషన్

- గత 20 రోజులు గడుస్తున్న ఇప్పటికీ రాని ఎస్సై.




నిర్మల్ డివిజన్ ప్రతినిధి, ఏప్రిల్ 3.(నిజం చెపుతాం)నిర్మల్ జిల్లా లక్ష్మణ చందా మండలం పోలీస్ స్టేషన్ కి గత 20 రోజుల నుండి ఎస్సై లేకపోవడంతో ప్రజలు పలు రకాలుగా ఇబ్బందులకు గురవుతున్నారు. గతంలో ఇదే పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించిన ఎస్సై ను బదిలీ చేపించినప్పటికీ ఆస్థానంలో ప్రొబేషనల్ ఎస్సై షేక్ జుబేర్, ఏఎస్ఐ లు ఇంచార్జిలుగా విధులు నిర్వహిస్తున్నారు. పోలీస్ స్టేషన్ లో ఎస్సై లేకపోవడంతో ఇంచార్జ్ ఎస్సై, ఏఎస్ఐ లు ఇతర సిబ్బంది నేరం సమాచారం తెలిసినను లిఖిత పూర్వకంగా ఫిర్యాదులు వచ్చేవరకు సరైన చర్యలు తీసుకోవడం లేదని బాధితులు వాపోతున్నారు. ఇక్కడ గతంలో చాకచక్యంగా పనిచేసిన ఎస్ఐ నీ బదిలి చేపించారు. స్టేషన్ పరిధిలో కనిష్ట స్థాయిలో కూడా తమ బాధ్యతలు నిర్వహించకుండా ప్రతి చిన్న విషయంలో పై అధికారులను ఆదేశిస్తేనే చర్యలు తీసుకుంటామని సమాధానం ఇస్తున్నట్లు సమాచారం. లక్ష్మణ చందా మండల పరిధిలోని కనకాపూర్, నర్సాపూర్ డబ్ల్యు ఎక్స్ రోడ్, రహదారుల పై ప్రమాదాలు, చిన్నచిన్న తగాదాలు తరచూ జరుగుతున్నాయి. స్టేషన్ కు బాధ్యతగల అధికారి లేకపోవడంతో బాధితులకు తక్షణ న్యాయం జరగడం లేదు. అదేవిధంగా బాధ్యతగల అధికారి లేకపోవడంతో ఇసుక అక్రమ రవాణా లు కూడా రాత్రింబవాళ్లు జరుగుతున్నాయి. ఇప్పటికైనా పై అధికారులు స్పందించి ఎస్సైని నియమించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# ఉపాధి హామీ పథకాన్ని తనిఖీ చేసిన ఎంపీడీవో

నిర్మల్ డివిజన్ ప్రతినిధి, ఏప్రిల్ 3, (నిజం చెపుతాం)లక్ష్మణ చందా మండలంలోని మల్లాపూర్ గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా మండల ఎంపీడీవో రాధా రాథోడ్ పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్క కూలి హాజరు తీసుకోవడం తప్పనిసరిగా ఉండాలి. హాజరు ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని, పని ప్రదేశంలో కూలీలకు తాగునీటి వసతి కల్పించాలని పంచాయతీ కార్యదర్శిని, ఫీల్డ్ అసిస్టెంట్ నీ సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంబంధిత ఫీల్డ్ అసిస్టెంట్ ఆశన్న, పంచాయతీ కార్యదర్శి మరియు గ్రామ కూలీలు పాల్గొనడం జరిగింది.

# సన్న బియ్యం పంపిణీ చేస్తున్న రేవంత్ రెడ్డి కి అభినందనలు



తుంగతుర్తి ఏప్రిల్ 3 నిజం చెపుతాం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనిమగా రేవంత్ రెడ్డి భారత దేశ చరిత్రలోనే మొట్టమొదటిసారిగా తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేద ప్రజలకు సన్నబియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టారు దీనిలో భాగంగానే తుంగతుర్తి మండల కేంద్రంలో గురువారం మహిళా సూపర్ బజార్ రేషన్ షాప్ యందు సన్న బియ్యం పంపిణీ చేయడంతో మహిళలు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఇచ్చిన మాట మేరకు రేవంత్ రెడ్డి ఉచిత బస్సు ప్రయాణము ఇందిరమ్మ ఇండ్లు రాజీవ్ యువ వికాసం మహిళలకు వడ్డీ లేని రుణాలు మంజూరు కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో అంబటి రాములు బిక్షం మాచర్ల అనిల్ ఓరుగంటి శ్రీనివాస్ మహిళలు పాల్గొన్నారు

# రాజ్యాధికారం కోసం పోరాటం చేసిన యోధుడు చత్రపతి శివాజీ



తుంగతుర్తి ఏప్రిల్ 3 నిజం చెపుతాంహుజనుల రాజ్యాధికారం కోసం పోరాటం చేసిన యోధుడు చత్రపతి శివాజీనే నని తుంగతుర్తి మార్కెట్ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద చత్రపతి శివాజీ చిత్రపటానికి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి పట్టణ శాఖ అధ్యక్షుడు ఉప్పుల రాంబాబు యాదవ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెదబోయిన అజయ్, ముత్యాల వెంకన్న శ్రీనివాస్ యాదవ్, దాసరి శ్రీనివాస్, కొండరాజు మాచర్ల అనిల్ ,చిలుకల వెంకన్న, అంజయ్య లింగమల్లు ,వెంకన్న ,నరేష్, జనార్దన్, నాగయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుని పంపిణీ చేసిన మాజీ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి



హుజూర్ నగర్ ఏప్రిల్ 3 నిజం చెపుతాం న్యూస్60,000 రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ చేసిన మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి 25 వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సులువ చంద్రశేఖర్‌లి,హుజూర్ నగర్ 25వ వార్డ్ సీతారాం నగర్ కు చెందిన తెల్లబోయిన వెంకన్న గత ఆరు నెలల క్రితం హార్ట్ కు సంబంధించిన ప్రాబ్లం వస్తే హార్ట్ సర్జరీ చేయించూకోవడం జరిగింది అనీ, దానికి సంబంధించిన 60 వేల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరు కావడం తో ఈరోజు హుజూర్నగర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కోతిసంపత్ రెడ్డి, 25వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సులువ చంద్రశేఖర్ చేతుల మీదుగా 60 వేల రూపాయల చెక్కును పంపిణీ చేయడం జరిగింది

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వము లాగా కాకుండా ,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం రిలీఫ్ ఫండ్ కు సంబంధించిన చెక్కులను మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపి ఎప్పటికప్పుడు సామాన్యులకు సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు విడుదల అయ్యేలా కృషి చేస్తున్నారని, ఆరోగ్యశ్రీ ద్వారా ఆస్పటల్ సంఖ్య పెంచడమే కాకుండా సామాన్యులకు 10 లక్షల రూపాయల వరకు ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యం చేపించుకోవడానికి ఐదు లక్షల నుండి 10 లక్షల వరకు పెంచడం జరిగిందని , అదే విధంగా హుజూర్ నగర్ లో 100 పడకల ఆసుపత్రి లో ప్రజలు ఎక్కువ సంఖ్యలో వచ్చి వైద్యం చేపించుకుంటున్నారని ,కిడ్నీ సంబంధిత రోగులకు డయాలసిస్ సెంటర్ ను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని, త్వరలో బ్లడ్ బ్యాంకును కూడా ఏర్పాటు చేసేందుకు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కృషి చేస్తున్నారని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దగ్గుబాటి రమేష్ , పగిడి నాగేంద్రబాబు తెల్లబోయిన కోటేష్ తదితరులు పాల్గొన్నారు

# ఆర్ట్ విభాగంలో హుజూర్‌నగర్ గురుకుల విద్యార్థులకు 29 అవార్డ్స్



హుజూర్ నగర్ ఏప్రిల్ 3 నిజం చెపుతాం న్యూస్

హుజుర్‌నగర్: ముంబాయి కి చెందిన ది డ్రీమ్ సంస్థ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా డిసెంబర్ నెలలో నిర్వహించిన వివిధ ఆర్ట్ విభాగాల్లో హుజుర్‌నగర్ గురుకుల విద్యార్థులకు పలు జాతీయ స్థాయిలో అవార్డులు వచ్చినట్లు తెలంగాణా సాంఘీక సంక్షేమ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ దున్న వెంకటేశ్వర్లు, మరియు డాక్టర్ నాగజాను సూరేపల్లి, గురువారం ఓ ప్రకటనలో తెలిపారు . ది డ్రీమ్ సంస్థ వివిధ విభాగాలలో 29 స్టూడెంట్స్ కి జాతీయ అవార్డులు లభించినట్లు ఆ ప్రకటనలో తెలిపారు . స్కూల్ కి, ప్రిన్సిపాల్ కి, ఆర్ట్ టీచర్కి,జాతీయ అవార్డ్స్ వచ్చినాయి. అలాగే స్టూడెంట్స్ కి ఎక్కువ అవార్డులు లభించటంతో ఆర్ట్ టీచర్ అయిన డాక్టర్ నాగజాను సూరేపల్లి కి, ప్రిన్సిపాల్ %ద%స్టాఫ్ అభినందనలు తెలిపినారు. ఈ పోటీలలో పాల్గొన్న వట్టేపు కార్తీక్ 9వ తరగతి (డ్రాయింగ్ %ద%పెయింటింగ్ ) జాతీయ స్థాయి లో రెండో ర్యాంక్, మచ్చ వరుప్ 5వ తరగతి, (కొలాజ్ మేకింగ్ లో జాతీయ స్థాయి లో మూడోవ ర్యాంక్), పాతకోట్ల నీరజ్ 8వ తరగతి (కోల్లోజ్ మేకింగ్ కి జాతీయ స్థాయిలో 4 ర్యాంక్ ), ఏ.ఈశ్వర్ 6వ తరగతి,(కలరింగ్ నాలుగు వ ర్యాంక్),బి శ్రీశాంత్ స్టార్ అవార్డు 7వ తరగతి,మహంకాళి భానుప్రకాష్ 9వ తరగతి (క్రాఫ్ట్ మేకింగ్ లో జాతీయ స్టార్ అవార్డు),చెడపంగు సాయినవీన్ జాతీయ స్థాయి లో మెడల్స్ మరియు వివిధ స్టూడెంట్స్ కి మొత్తం 29 గోల్డ్ మెడల్స్ వచ్చినాయి. ది డ్రీమ్ సొసైటీ వివిధ విభాగాలలో కలరింగ్,టాటూ మేకింగ్, స్కెచ్, గ్రీటింగ్ కార్డ్ మేకింగ్, కొలాజ్, ఫోటోగ్రఫీ, కార్టూన్ మేకింగ్, హ్యాండ్ రైటింగ్,జాతీయ అవార్డ్స్ వచ్చాయని ప్రిన్సిపల్ మరియు ఆర్ట్ టీచర్ తెలిపారు. అవార్డు లు సాధించిన విద్యార్థులను స్కూల్ లో ప్రైజెస్ ఇచ్చినారు %ద%అభినందనలు తెలిపినారు ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్,జూనియర్ ప్రిన్సిపాల్,హౌస్ మాస్టర్లు, నందనాయక్, వెంకన్న, రాంబాబు,నాగేశ్వరావు,డాక్టర్ అంజయ్య, క్రిష్ణయ్య,రాజశేఖర్, నవీన్,యాస్మిన్, ప్రమీల, రాణి బాలలలిత,జ్యోతి, జీనత్ శ్రీనివాస్,పర్వీనటీచింగ్ మరియు అల్ స్టాఫ్ అభినందనలు తెలిపారు

# విష్ణు జనరల్ హాస్పిటల్ లోఅరుదైన శస్త్ర చికిత్స



హుజూర్ నగర్ ఏప్రిల్ 3 నిజం చెపుతాం న్యూస్మహిళ కడుపులో ఉన్న 7 కిలోల గర్భసంచి కణితి తొలగించారుగరిడేపల్లి మండలం తాళ్ల మల్కాపురం గ్రామానికి చెందిన సరోజన(42) అనే మహిళ గత కొంత కాలంగా కడుపునొప్పితో బాధపడుతూ హుజూర్ నగర్ పట్టణంలోని సాయిబాబా థియేటర్ ఎదురుగా ఉన్న విష్ణు జనరల్ ల్యాప్రోస్కోపిక్ హాస్పటల్ కు బుధవారం చికిత్స నిమితం చేరింది. ఆమెకు డాక్టర్ అనంతు విష్ణువర్ధన్ గౌడ్ గురువారం వైద్య పరీక్షలు నిర్వహించి.. స్కానింగ్ చేయగా అండాశయం వద్ద 7 కిలోల కణితి ఉన్నట్లుగా గుర్తించారు. ఈ క్రమంలో సదరు మహాళకు హస్పటల్ లో అరుదైన శస్త్ర చికిత్స చేసి అండాశయం వద్ద ఉన్న 7 కిలోల కణితిని తొలగించారుప్రస్తుతం ఆమె ఆరోగ్య స్థితి బాగానే ఉన్నట్లుగా డాక్టర్ అనంతు విష్ణువర్ధన్ గౌడ్ తెలిపారు